# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 99 గురువారం01 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# 14 వేల మందికి ఫ్రీ ఎడ్యుకేషన్

**ప్రజా తపన ,విజయవాడ :**



రైట్ టూ ఎడ్యుకేషన్ పథకం కింద ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లలో 14వేల మంది చిన్నారులకు ఉచితంగా ఒకటో తరగతిలో అడ్మిషన్లు కల్పించారు. మే 30వ తేదీలోగా విద్యార్థులు అడ్మిషన్లు ఖరారు చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.:ఉచిత విద్య పథకంలో విద్యార్థులు చేరడానికి గడువును పెంచుతున్నట్లు ఏపీ విద్యా శాఖ ప్రకటించింది. ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25శాతం సీట్లను పేదలకు కేటాయించాల్సి ఉంది. ఎః/ఎఅూఇ/అఃూఇ/ాబిజీబివ సిలబస్ అమలు చేస్తున్న పాఠశాలలలో 1 వ తరగతిలో ఎంపికైన విద్యార్థులు బడిలో చేరేందుకు గడువు పెంచినట్లు పాఠశాల విద్య కమిషనర్ స్.సురేష్ కుమార్ తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆర్జేడీలకు, డీఈవోలకు కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ గారు ఆదేశాలు జారీ చేశారు.ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం

02

# ఆరోపణలు నిజమైతే ఉరేసుకుంటా

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**



రెజ్లర్లు తనపై చేసిన ఆరోపణల్లో ఒక్కటి నిజమైనా ఉరి వేసుకుంటానని సంచలన ప్రకటన చేశారు బ్రిజ్ భూషణ్. వాళ్ల వద్ద ఎలాంటి ఆధారాలున్నా కోర్టులో సమర్పించాలని ఛాలెంజ్ చేశారు. అప్పుడు ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉంటానని తేల్చి చెప్పారు. "ఆరోపణలు నిజం అని తేలితే నేనే ఉరి వేసుకుని చనిపోతాను. ఆధారాలుంటే కోర్టులో సమర్పించండి. దాదాపు నాలుగు నెలలుగా ఆందోళనలు చేస్తున్నారు. నన్ను ఉరి తీయలేదని వాళ్లు పతకాలను గంగలో పారేయాలని చూశారు. మీరు మెడల్స్‌ని పారేసినంత మాత్రాన కోర్టు నన్ను ఉరి తీయదు. ఇదంతా కేవలం ఓ ఎమోషనల్ డ్రామారెజ్లర్ల ఆందోళనలకు క్రమంగా మద్దతు పెరుగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ సహా కీలక పార్టీలు వాళ్లకు అండగా నిలుస్తున్నాయి. రైతు సంఘాలూ మద్దతునిస్తున్నాయి. బ్రిజ్ భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ రెజ్లర్లు హరిద్వార్‌కు వెళ్లి గంగలో పతకాలు పారేయాలని నిర్ణయం తీసుకోవడమూ సంచలనమైంది. ఆ సమయంలోనే ఃష్ట్రజీతీజీబితిఎజీ ఐతిబజీని జనితినీని నేత నరేష్ టికాయత్ రెజ్లర్లను నిలువరించారు. ఆ పతకాలు నీళ్లలో పారేయకుండా అడ్డుకుని...5 రోజుల పాటు వేచి చూద్దాం అని సూచించారు. ఈ క్రమంలోనే తదుపరి కార్యాచరణ ఏంటో వెల్లడించారు. సోరమ్ గ్రామంలోని ముజఫర్‌నగర్‌లో మహాపంచాయత్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. జూన్ 1వ తేదీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆందోళనలకు

02



# అవినాష్ కు బెయిల్

**ప్రజా తపన ,హైదరాబాద్ :**

వివేక హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ఆర్‌సీపీ ఎంపీ అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల పాటు ఇరు పక్షాల వాదలను విన్న తెలంగాణ ధర్మాసనం ఇవాళ తీర్పు వెల్లడించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిల్‌ను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

వివేక హత్య కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ బెయిల్ పిటిషన్‌పై పది రోజుల నుంచి హైడ్రామా నడుస్తోంది. సుప్రీంకోర్టు వరకు వెళ్లిన అవినాష్ ముందస్తు బెయిల్ కోసం పోరాడారు. సీబీఐ వాదనలతో ఏకీభవించిన తెలంగాణ హైకోర్టు అవినాష్‌కు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు సీబీఐ దీనిపై ఏం చేస్తుందో చూడాలి. వివేక హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న

02

# వేదశాస్త్ర పండితుల గౌరవభృతి పెంపు

**విప్రహిత ప్రారంభోత్సవ సభలో కేసీఆర్**

**ప్రజా తపన ,హైదరాబాద్ :**



రాష్ట్రంలోని అర్చకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవ భృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. రాష్ట్రంలోని అర్చకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవభృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గోపన్‌పల్లిలో 9 ఎకరాల స్థలంలో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా

02

# జూన్ 8న జమ్మూలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ మహాసంప్రోక్షణ

**జూన్ 3 నుంచి వైదిక కార్యక్రమాలు ప్రారంభం**

**ప్రజా తపన ,తిరుమల :**


దేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మ ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న టీటీడీ ఉత్తరాది లోని జమ్మూలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించింది. వైఖానస ఆగమోక్తంగా, సర్వాంగ సుందరంగా ఈ ఆలయ నిర్మాణం పూర్తి చేశారు.

02



# 17వేల కోట్ల రూపాయిలు వచ్చాయి

**ప్రజా తపన ,ముంబై :**



దేశ వ్యాప్తంగా 2 వేల రూపాయల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బీఐ మే 19న ప్రకటించిన సంగతి తెలసిందే. చలామణిలో ఉన్న 2 వేల రూపాయల నోట్లు మొత్తం కరెన్సీలో కేవలం 10 శాతమే ఉండటంతో బ్యాంకుల వద్ద చిన్న చిన్న క్యూలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 30వ తేదీ వరకు కొనసాగనుంది. మే 30 నాటికి రూ.17,000 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు వచ్చాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అందులో రూ.14,000 కోట్ల విలువైన నోట్లు డిపాజిట్‌కాగా, రూ.3,000 కోట్ల నోట్లను మార్పిడి చేశామని బ్యాంక్ చైర్మన్ దినేశ్ కుమార్ ఖారా మంగళవారం తెలిపారు .బ్యాంక్‌లకు వస్తున్న ఖాతాదారులు రెండు వేల

02

# మోడీ విజయాలపై ఇంటింటికి ప్రచారం

**ప్రజా తపన ,తిరుపతి:**

దేశంలో తొమ్మిదేళ్ల నరేంద్ర మోదీ పాలన సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతోందని ఏపీ బీజేపీ ప్రదాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తొమ్మిది ఏళ్ల ప్రదాని మోదీ పరిపాలనా విజయాలపై ఇంటింటికి ప్రచారం చేసే నెల రోజుల కార్యక్రమాన్ని తిరుపతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం సశ్యశ్యామలమవుతుందన్నారు. ఏపీలో అమలు అవుతున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు నిధులు కేంద్రం



నుంచే వస్తున్నాయని కానీ ప్రభుత్వం స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకుంటోందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన విజయాలు, ఏపీకి చేసిన మేళ్లపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణను బీజేపీ అమలు చేస్తోంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేకంగా ప్రచా ర కమిటీ ఈ ప్రచార బాధ్యతను తీసుకుంది. జూన్ 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ప్రధానంగా దేశం సాధించిన పురోగతి, అంత ర్జాతీయ స్థాయిలో దేశానికి వచ్చి న పేరు ప్రతిష్టలు, ఏపీకి వివిధ ప్రాజెక్టుల రూపంలో ఇచ్చి న రూ.లక్షల కోట్ల సా యం వంటి పలు అం శాలను ప్రజల్లోకి తీసు

02


# 14 వేల మందికి ఫ్రీ ఎడ్యుకేషన్

(మొదటిపేజీ తరువాయి)

సెక్షన్12(1) (అ) ప్రకారం 2023-2024 విద్యా సంవత్సరంలో అన్ని రకాల బడుల్లో అడ్మిషన్లు కేటాయించారు. మొదటి విడత ఫేజ్1లో అడ్మిషన్ కేటాయించని పిల్లలతో పాటు రెండవ విడతలో దరఖాస్తు చేసుకున్న పిల్లలకు లాటరీ ద్వారా 14192 మంది విద్యార్థులను ఉచిత నిర్బంధ విద్య పథకానికి ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థుల జాబితా లను, వారికి కేటాయించిన పాఠశాలల వివరాలను జిల్లాల వారీగా జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, ఆర్జేడీలకు పంపారు. ఎంపికైన విద్యార్థుల తల్లి తండ్రులకు, వారికి కేటాయించన పాఠశాలల వివరాలు, ఇతర సమాచారాన్ని తెలియచేశారు. జిల్లా విద్యాశాఖాధికారులు మరియు అడిషల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, సమగ్ర శిక్ష కార్యాలయాల ద్వారా , విద్యార్థులకు కేటాయించిన పాఠశాలల్లో 28వ తేదీలోగా చేరాలని సూచించారు. ఆ గడువును మరో రెండ్రోజులు పెంచుతూ పాఠశాలవిద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది.రైట్ టూఎడ్యుకేషన్ కింద అడ్మిషన్లు పొందిన వారు జూన్ 30వ తేదీలోగా వారికి కేటాయించిన పాఠశాలల్లో అడ్మిషన్లు పొందాలని విద్యాశాఖ అధికారులు సూచించారు.

# నేడు ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవం

**ప్రజా తపన**



తల్లిదండ్రుల దినోత్సవం (గ్లోబల్ పేరెంట్స్ డే)ను ప్రతి ఏడాది జూన్ 1న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పిల్లలు పెద్దవుతున్నకొద్దీ పెద్దవాళ్లు చిన్నపిల్లలుగా మారిపోతుంటారు. ఉద్యోగాలు, వ్యాపారాల రీత్యా బిడ్డలు వదిలి వెళ్లిపోతుంటే ఒంటరిగా బతకలేక తల్లిదండ్రులు కఠిన పరీక్షలు ఎదుర్కొంటారు. ఈ క్రమంలో వారు పిల్లలతో ఉందామని ఆశపడతారు. కానీ వారి కోరిక నేరవేరదు. దీంతో మానసిక వ్యాధికి గురవుతుంటారు. ఇటువంటివారి వేదనను గుర్తించి ఏడాదిలో ఒక్కరోజైనా వారి ఆశను నేరవేర్చడానికి ఏర్పాటైందే ఈ తల్లిదండ్రుల దినోత్సవం. ప్రపంచ తల్లిదండ్రుల దినోత్సవాన్ని 2012లో యూఎన్ జనరల్ అసెంబ్లీ తీర్మానం చేసింది. తల్లిదండ్రుల దినోత్సవాన్ని నిర్వహించాలన్న ప్రతిపాదన అమెరికాలో మొదలైంది. 1984లో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ అధికారికంగా ఈ దినోత్సవానికి ఆమోద ముద్రవేశారు. దీంతో అప్పటి నుంచి తల్లిదండ్రుల దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు నిర్వహిస్తున్నాయి. వివిధ దేశాల్లో ఈ దినోత్సవాన్ని వేరువేరు తేదిల్లో జరుపుకుంటారు. తల్లిదండ్రుల విషయంలో ఎటువంటి భేదం ఉండకూడదని సుప్రీం కోర్టు ఆదేశించడంతో పేరెంట్స్ డే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ప్రస్తుతం ఈ కోవిడ్ 19 మహమ్మారి సమయంలో తల్లిదండ్రుల తమ పిల్లల విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వారి పట్ల వహిస్తున్న శ్రద్ధ అభినందనీయం. అంతేకాదు శ్రామిక కుటుంబాలు ఈ విపత్తు సమయంలో కాలిబాటన తమ సొంత గూటికి వెళ్తున్నప్పుడు వెంట తమ పిల్లలు మరో వైపు లగేజీ ఇంకోవైపు అధిక ఉష్ణోగ్రతలను, ఆకలిదప్పులను ఓర్చుకుంటూ ప్రపంచమంతా విస్మయం చెందేలా వారు సాగించిన పయనానికి ప్రభుత్వాలే కదిలి వచ్చేలా చేశారు. ఇలాంటి ఆపద సమయంలో కుటుంబం ఆసరా, తల్లిదండ్రుల తమ పిల్లల పట్ల వహించే బాధ్యతలను, తల్లిదండ్రుల గొప్పదనాన్ని ప్రపంచానికి తెలియజేయడమే కాక గుర్తించేలా చేసింది. ఈ యాంత్రిక జీవనంలో పిల్లలు తమ తల్లిదండ్రులను వృద్ధాప్యంలో వారిని నిర్లక్ష్య చేయకుండా, వృద్ధాశ్రమాలకు తరలించి చేతులు దులుపుకోకుండా వారికి సేవలు చేయడం, మన భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేసిన వారి పట్ల బాధ్యతయుతంగా ఉండేలా చేయడం, అందరూ తమ తల్లిదండ్రులను పేమానురాగాలతో చూసుకునేలా చేయడం మొదలైనవి ఈ దినోత్సవం ముఖ్యోద్దే శాలు.

# ఆరోపణలు నిజమైతే ఊరేసుకుంటా

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించిన అంశాలు చర్చించేందుకు ఈ మహాపంచాయత్ నిర్వహించనున్నారు. పలు పంచాయతీల ప్రతినిధులతో పాటు యూపీ, హరియాణా, పంజాబ్, రాజస్థాన్‌కు చెందిన కీలక నేతలు హాజరు కానున్నారు. నిరసన కార్యక్రమాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఈ భేటీలోనే డిసైడ్ చేయనున్నారు. దాదాపు నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు చేస్తున్నప్పటికీ...కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎలాంటి భరోసా ఇవ్వలేదని మండి పడుతున్నారు రెజ్లర్లు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మాత్రం ఈ వివాదంపై స్పందించారు. కమిటీ వేస్తున్నట్టు ప్రకటించారు. ఈ అంశం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. కేసులు నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరవాత బ్రిజ్ భూషణ్‌పై రెండు ఈఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. అయితే...కేసులు నమోదు చేయడంతో పాటు చిఈఎ చీఫ్ పదవి నుంచి ఆయనను తొలగించాలనీ డిమాండ్ చేస్తున్నారు రెజ్లర్లు. దీనిపైనే వివాదం ముదురుతోంది. రాజీనామా చేసేందుకు ఏ మాత్రం అంగీకరించడం లేదు బ్రిజ్ భూషణ్. అటు పోలీసులపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కేసులు నమోదు చేసి...ఆయనను అరెస్ట్ చేయకుండా ఎందుకు వదిలేస్తున్నారన్న ప్రశ్నిస్తున్నారు రెజ్లర్లు. దీనికి పోలీసులు వివరణ ఇస్తున్నారు. లైంగిక ఆరోపణలు చేసినట్టు ఇప్పటి వరకూ ఎలాంటి ఆధారాలు లభించలేదని, అందుకే అరెస్ట్ చేయలేదని తేల్చి చెబుతున్నారు. మరో 15 రోజుల్లో పూర్తి స్థాయి విచారణ జరిపి కోర్టుకి ఓ నివేదిక సమర్పిస్తామని వెల్లడించారు. సాక్ష్యాధారాల కోసం పలు డాక్యుమెంట్‌లు పరిశీలిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఇక్కడ మరో వాదన కూడా ఉంది. బ్రిజ్ భూషణ్‌పై లైంగిక ఆరోపణలు చేసిన వారిలో ఓ మైనర్ కూడా ఉంది. అందుకే...పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అయితే...ఆ అమ్మాయి మైనర్ కాదని ఇటీవల ఓ వ్యక్తి పోలీసులకు ఆధారాలు ఇచ్చాడు. ఆ అమ్మాయి మైనర్ కాదు అని నిరూపించే కీలక వివరాలు బయటకు వచ్చాయి. దీనిపై ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్ మండి పడ్డారు. మైనర్ వివరాలు బయటకు ఎలా వచ్చాయంటూ డీసీపీకీ నోటీసులిచ్చారు.

# వేదశాస్త్ర పండితుల గౌరవభవృతి పెంపు

(మొదటిపేజీ తరువాయి)

అక్కడ ఏర్పాటు చేసిన సభలో బ్రాహ్మణుల సంక్షేమాన్ని ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు.బ్రాహ్మణ సదనాన్ని ప్రారంభించుకున్న నేటి శుభ సందర్భంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న మరిన్ని నిర్ణయాలను మీ అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రాహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతి నెల ఇస్తున్న గౌరవ భృతిని రూ. 2,500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నాం. ఈ భృతిని పొందే అర్హత వయసును 75 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు తగ్గిస్తున్నాం అని కేసీఆర్ ప్రకటించారు.ప్రస్తుతం రాష్ట్రంలోని 3,645 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తిస్తున్నది అని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 2,796 దేవాలయాలకు కూడా ధూపదీప నైవేద్యం పథకం విస్తరింపజేస్తాం. దీంతో రాష్ట్రంలో 6,441 దేవాయాలకు ధూపదీప నైవేద్యం కింద నిర్వహణ వ్యయం అందుతుంది. ఈ సందర్భంగా మరో శుభవార్త కూడా మీతో పంచుకుంటున్నాను. ఇప్పటి వరకు ధూపదీప నైవేద్యం పథకం కింద దేవాలయాల నిర్వహణ కోసం అర్చకులకు నెలకు రూ. 6 వేల చొప్పున ప్రభుత్వం అందిస్తున్నది. ఈ మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచుతున్నామని తెలియజేస్తున్నాను. ఈ నిర్ణయం మీ అందరిని ఎంతో సంతోషపెడుతుందని భావిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. వేద పాఠశాలల నిర్వహణ కోసం ఇస్తున్న రూ. 2 లక్షలను ఇక నుంచి యాన్యువల్ గ్రాంట్‌గా ఇస్తామని తెలియజేస్తున్నాను అని కేసీఆర్ తెలిపారు. ఐటీఎం, ఐఐఎం లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదివే బ్రాహ్మణ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింజేసే నిర్ణయం తీసుకున్నాం. అదే విధంగా అనువంశిక అర్చకుల సమస్యలను త్వరలో కేబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నాను. సనాతన ధర్మ పరిరక్షణ నిలయంగా, వేద పురాణాల ఇతిహాసంగా, విజ్ఞాన సర్వసంగా, వైదిక క్రతువుల కరదీపికగా, పేద బ్రాహ్మణుల ఆత్మబంధువుగా, లోక కల్యాణకారిగా తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఈ విప్రహిత వెలుగొందాలని ఆ దేవ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

**సంక్షేమ సదనం ప్రారంభం**

విప్రహిత బ్రాహ్మణ సదనం భవనాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు బుధవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎస్ శాంతి కుమారి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవీ, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, పీఠాధిపతులు, పండితులు పాల్గొన్నారు.ఈ భవన నిర్మాణానికి ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్‌పల్లి గ్రామంలో 6 ఎకరాల 10 గుంటల స్థలాన్ని కేటాయించింది. ఇందులో బ్రాహ్మణ సమాజ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని 12 నిర్మాణాలను చేపట్టారు. 2017 జూన్ 5న పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. మూడంతస్థుల్లో ఉన్న ఈ భవనంలో కల్యాణ మండపం, సమాచార కేంద్రం, పీఠాధిపతుల, ధర్మాచార్యుల సద నం ఉన్నాయి. భక్తి, ఆధ్మాత్మిక భావజాల వ్యాప్తికి సంబంధించిన సమస్త సమాచార కేంద్రంగా, రిసోర్స్ సెంటర్‌గా ఈ భవనం సేవలందించనున్నది. ఆధ్యాత్మిక గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాల వంటి సాహిత్యంతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# అవినాష్ కు బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్‌ఆర్‌సీపీ ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో సుదీర్ఘ వాదనలు జరిగాయి. కేసు దర్యాప్తులో అవినాష్ ఎక్కడ సహకరించడం లేదని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారని సీబీఐ తరఫున న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. హత్యకు మూడు నెలల ముందే కుట్ర జరిగిందని వివరించారు. రాజకీయ కోణంలోనే హత్య జరిగిదని పేర్కొన్నారు. ఏ ఆధారాలతో అవినాష్‌పై అభియోగాలు మోపుతున్నారని సీబీఐ హైకోర్టు వెకేషన్ బెంచ్ ప్రశ్నిస్తే... ఓ సీల్డ్ కవర్‌లో సాక్షుల వాంగ్మూలాలను సమర్పించారు. ప్రస్తుత దశలో పిటిషనర్‌కు ఆ వివరాలు ఇవ్వలేమని సీబీఐ చెప్పేసింది. ఓ కీలక సాక్షి ఇందులో ప్రధానమని వెల్లడించింది. హత్య జరిగిన రోజున నిందితుడు అవినాష్ ఇంట్లో ఉన్నారని ఎలా చెప్తారని ప్రశ్నించింది కోర్టు. ఆధారాల సేకరణ ఎందుకు ఆలస్యమైందని క్వశ్చన్ చేసింది. లోక్ సభ అభ్యర్థిగా అవినాష్‌ను అనధికారికంగా ముందే ప్రకటించారు కదా ఆయన్ని అందరూ సమర్థిస్తున్నారు కదా అని కోర్టు ప్రశ్నించింది. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే మేనేజ్ చేసి ఉండొచ్చుకదా... హత్య చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని కోర్టు క్రాస్ ఎగ్జామిన్ చేసింది. గదిలో రక్తం తుడిస్తే ఏమవుతుందని కోర్టు ప్రశ్నించింది. శరీరంపై గాయాలు ఉంటే అది హత్య అని తెలుస్తుంది కదా అని అనుమానం వ్యక్తం చేసింది. హత్య అని తెలిసినప్పుడు రక్తపు మరకలతో అవసరం ఏముంటుందని అడిగింది. అవినాష్ వాట్సాప్ డేటా తీసుకున్నారా అని కోర్టు అడిగింది. ఏ 1 వాట్సాప్ డేటా తీసుకున్నారా అని అడిగింది. దీనికి సమాధానం చెప్పిన సీబీఐ... చాట్ చేయలేదని గంగిరెడ్డి చెప్పారని పేర్కొంది.మరి తెల్లవారు జామున అవినాష్ ఎవరితో చాట్ చేశారని అడిగింది. అది ఆయన ఫోన్ స్వాధీనం చేసుకుంటే తెలుస్తుందని సమాధానం చెప్పింది. ఐపీడీఆర్ ద్వారా వాట్సాప్ కాల్ గురించి మాత్రమే తెలుస్తుందని చెప్పింది. ఆ టైంలో ఎవరెవరి వాట్సాప్ యాక్టివ్‌లో ఉందని కోర్టు అడిగింది. ఇంత కీలకమై కేసులో అవినాష్ ఫోన్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించింది తెలంగాణ హైకోర్టు.27న ఈ వాదనలు జరిగిన తర్వాత ఆయనకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. బుధవారం వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సీబీఐని ఆదేశించింది. 31 తుది తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. ఇవాళ(బుధవారం) అవినాష్‌కు ముదస్తు బెయిల్ ఇస్తూ ఫైనల్ తీర్పు చెప్పేసింది.

# జూన్ 8న జమ్మూలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ మహాసంప్రోక్షణ

(మొదటిపేజీ తరువాయి)

మాత వైష్ణోదేవి దర్శనం కోసం జమ్మూ వచ్చే భక్తులకు శ్రీవారి ఆలయ సందర్శన మరో ఆధ్యాత్మిక అనుభూతిని ఇవ్వనుంది.

జమ్మూలోని మజీన్ గ్రామంలో టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ జూన్ 8న జరుగనుంది. ఇందుకోసం జూన్ 3వ తేదీ నుండి వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూన్ 3న సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు ఆచార్యవరణం, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. జూన్ 4న ఉదయం 8 నుండి 11 గంటల వరకు పంచగవ్యప్రాసన, వాస్తు హోమం, అకల్మష ప్రాయశ్చిత్త హోమం, రక్షాబంధనం, సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు అగ్ని ప్రతిష్ట, కుంభ స్థాపన, కుంభారాధన, విశేష హోమం నిర్వహిస్తారు. జూన్ 5న ఉదయం యాగశాల వైదిక కార్యక్రమాలు, అక్షిన్మోచనం, నవకలశ స్నపనం, పంచగవ్యాధివాసం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు చేపడతారు.

జూన్ 6న ఉదయం యాగశాల వైదిక కార్యక్రమాలు, నవకలశ స్నపనం, క్షీరాధివాసం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు చేపడతారు. జూన్ 7న ఉదయం యాగశాల వైదిక కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమాన కలశ స్థాపన బింబస్థాపన(విగ్రహప్రతిష్ట), సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహిస్తారు. జూన్ 8న ఉదయం 7.30 నుంచి 8.15 గంటల వరకు మిధున లగ్నంలో మహా సంప్రోక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.30 గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమవుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

# 17వేల కోట్ల రూపాయిలు వచ్చాయి



(మొదటిపేజీ తరువాయి)

నోట్లలో 80 శాతం వరకూ డిపాజిట్ చేస్తున్నట్లు ఎస్బీఐ రీసెర్చ్ వింగ్ ఎకోరాప్ వెల్లడించింది. కేవలం 20 శాతం నోట్లను తక్కువ విలువగల నోట్లలోకి మార్చుకుంటున్నట్లు తెల్పింది. ఈ డిపాజిట్ల కారణంగా మొత్తం షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల పరంగా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ లక్ష కోట్లకంటే గణనీయంగా పెరుగుతుందని ఎకోరాప్ అంచనా వేసింది. ప్రస్తుత సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు తెలిపింది.

# మోడీ విజయాలపై ఇంటింటికి ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

కెళ్లనున్నారు. శక్తి కేం ద్రాల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిం చడంతో పా టు జిల్లా, రాష్ట్ర స్థాయి లో వివిధ రూపాల్లో ప్ర త్యేక కార్యక్రమాలు చేపడతామని విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటిం చారు. ఇప్పటికే కేంద్ర మంత్రి భగవంత్ ఖూబా ఏపీకి వచ్చారు. పలువురు కేంద్ర నాయకులుకూడా వచ్చే నెల రోజుల్లో రానున్నారు.అభివృద్ధి పైనా వైసిపి పార్టీ చర్చకు రావడానికి భయమని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. ఏపిలో అభివృద్ధి శూన్యం...రాష్ట్ర ఆదాయం పెరగడంలేదు , ప్రజల సొమ్ము , ప్రజలకు పంచి గోప్పలు చెప్పుకుంటున్నారో ప్రశ్నించారు. 4 సంవత్సరాలలో ఎపిలో ఎంతమంది కొత్త వైద్యులు వచ్చారు,ఎన్ని హాస్పటల్స్ కట్టారని ప్రశ్నించారు. ఢిల్లీ ఆర్థిక శాఖ మంత్రిగా బుగ్గన మారాడు...అప్పు చేయకుండా ఏరోజు జగన్ ప్రభుత్వం లేదన్నారు. ఎపిలో ఉండేది పేరుకే మంత్రులు...ఉన్నారు అంటే ఉన్నారు.. తిట్టడానికి బయటకు వస్తారని విమర్శించారు. దేశంలో ఎక్కడ పెరగని ధరలు ఎపిలో పెరుగుతుంటాయి. ఏపిలో ఎక్సైజ్ శాఖ మాత్రమే బాగానే పనిచేస్తోందని సెటైర్ వేశారు. మద్యం శాఖ మంత్రికి ప్రపంచ స్థాయిలో అవార్డు ఇవ్వాల్నారు. రిజిస్టేషన్ ఆపేసి మరి కొత్త జీవో తెచ్చి ఆదాయం పెంచుకోవడానికి చార్జీలు పెంచుతున్నారని మండి పడ్డారు. వైసీపీ సర్కారు వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టేందుకు జిల్లాల వారీగా బీజేపీ కార్యాచరణ రూపొందించుకుంది. రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని, కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడంతో పాటు రాష్ట్ర స్థితిగతులను ప్రజలకు వివరించేందుకు బహిరంగసభలు కూడా నిర్వహించనున్నారు. రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని, కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియ జేయడంతో పాటు రాష్ట్ర స్థితిగతులను ప్రజలకు వివరిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఓ వైపు ప్రభుత్వ వైఫల్యాల ను ఎండగడుతూనే..రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని మోడీ పాత్రను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ వైఫ ల్యాలు, ప్రజా ప్రతినిధుల అవినీతిపై చార్జిషీటు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. పలు జిల్లాల్లో ప్రజలను భాగస్వాములను చేసి అభి యోగపత్రాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న పథకాల్లో ఉన్న కేంద్ర నిధులు.. వాటిని కేంద్రం దారి మళ్లిస్తున్న వైనం గురించి ప్రజలకు వివరించాలని నిర్ణయించారు.

# వైసీపీని మించి టీడీపీ...ఉచితాలకు నిధులెలా

**విజయవాడ:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. నాలుగేళ్లుగా పథకాల అమలు కోసం అభివృద్ధిని పక్కన పెట్టడంతో విపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారని ఆరోపిస్తున్నాయి. టీడీపీ అధినేత, ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు ఈ విషయంపై తీవ్ర విమర్శలు చేసేవారు. మరి ఇప్పుడు మహానాడులో మొదటి విడత మేనిఫెస్టోలో ఆరు పథకాలను ప్రకటించారు. ఇవన్నీ ఉచిత పథకాలే. మరి వైఎస్ఆర్‌సీపీ అధినేత జగన్ అమలు చేస్తున్న పథకాల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు పడితే... మరి చంద్రబాబు ప్రకటించిన పథకాల వల్ల సమస్యలు రావా ? అనేది ఎక్కువ మందికి వస్తున్న సందేహం. చంద్రబాబు తన సహజశైలికి విరుద్ధంగా వెళ్లారా అన్న అభిప్రాయం కూడా అక్కడే వినిపిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఎలా ఉంది ?. ఒకటో తేదీన ఉద్యోగులకు జీతం ఇవ్వాలంటే ఆర్బీఐ దగ్గర అప్పు పుట్టించుకోవాల్సిన పరిస్థితి. ఒక్క జీతాలే కాదు ఏ పథకం ఇవ్వాల్సి వచ్చినా అదే. రాష్ట్రం ఎక్కడ ఆస్తులు తాకట్టు పెట్టగలిగేవి ఉంటే తాకట్టు పెట్టి తెచ్చుకునే అప్పులు తెచ్చారని టీడీపీ నేతలు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి రేపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా మారదు. ఇప్పుడు పథకాలకే సరిపోని నిధులు.. అప్పుడు టీడీపీ పథకాలు అమలు చేయడానికి ఎలా సరిపోతాయన్నది ఇప్పుడు ప్రజలకూ వస్తున్న సందేహం. దీనికి టీడీపీ నేతలు సంపద సృష్టి అనే మాట ద్వారా సమాధానం చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య పరిస్థితి దీన స్థితికి చేరిందని నిపుణులు చెబుతున్నారు. వచ్చే ప్రభుత్వానికి అప్పులు, తాకట్టు అనే ఆప్షన్ కూడా ఉండదని అంటున్నారు. ఖచ్చితంగా వచ్చే ప్రభుత్వం పథకాలు అమలు చేయాలంటే సంపద సృష్టించాలి. ఆదాయం పెంచుకోవాలి. ఆ సంపదనే ప్రజలకు పంచాలి. సంపద సృష్టి చేతనైన నాయకుడికే పథకాలు అమలు చేసే సామర్థ్యం ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఐదేళ్ల కిందట లక్ష రూపాయల ఆదాయం ఉంటే.. ఇప్పుడు లక్షన్నర ఉండాలి. అలా ఉంటే జీతం పెరిగినట్లుగా కాదు. ద్రవ్యోల్బణంకు తగ్గట్లుగా ఆదాయం సమాన స్థితికి చేరినట్లు. అంత కంటే ఎక్కువగా ఉంటే.. సంపదను సృష్టించుకున్నట్లు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో ఏపీ ప్రభుత్వ పన్ను ఆదాయం రెట్టింపు అయిందని.. కానీ జగన్ ప్రభుత్వం ఉన్న నాలుగేళ్లలో ఇరవై ఐదు శాతం కూడా పెరగలేదని టీడీపీ నేతలు కొన్ని లెక్కలు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అది చంద్రబాబు పాలనా సామర్థ్యమని చెబుతున్నారు. ఏ రాష్ట్రంలో అయినా ఆదాయం పెరగాలంటే వ్యాపార వ్యవహారాలు పెరగాలి. ఉదాహరణకు ప్రభుత్వం ఒక్క ఏడాదిలో రూ. లక్ష కోట్లు ఇన్ ఫ్రా మీద ఖర్చు పెడితే నేరుగా పన్నుల రూపంలో కనీసం నలభై శాతం అంటే నలభై వేల కోట్లు ప్రభుత్వానికే వస్తాయి. అంటే నికరంగా ప్రభుత్వం పెట్టే ఖర్చు అరవై వేల కోట్లే ఉంటుంది. అదే లక్ష కోట్లు.. బటన్ నొక్కి అకౌంట్లలో వేస్తే.. రూపాయి కూడా రాదు. ఒక వేళ ఆ డబ్బుతో లబ్దిదారులు మద్యంతాగితే అంత కంటే ఎక్కువే వస్తుంది. కానీ ఇలాంటి పథకం వల్ల అటు తీసుకున్న వారికి.. లఇటు ఖర్చు పెట్టుకున్న వారికీ అసంతృప్తే ఉంటుంది. అదుకే ఏపీలో వ్యాపార వ్యవహారాలు పెరిగితే ఆటోమేటిక్ గా ఆదాయం పెరుగుతుందని అంచనా. ఇదే అంశాన్ని టీడీపీ హైలెట్ చేస్తోంది. చంద్రబాబు ఇచ్చే పథకాలు అమలు చేయడానికి ఆయనకు సంపద సృష్టి అనే మార్గం ఉందని.. వాదిస్తున్నారు. చంద్రబాబు తన సహజ శైలికి భిన్నంగా వెళ్లలేదని.. గతంలోనూ పథకాలు పెట్టారని గుర్తు చేస్తున్నారు. మొత్తంగా చంద్రబాబు ప్రకటించిన ఆరు భవిష్యత్ గ్యారంటీ పథకాలు ప్రజల్లో చర్చకు కారణం అవుతున్నాయి. ఓ రాజకీయ పార్టీకి కావాల్సింది కూడా ఇదే.

# 12 ఏళ్లు దాటితే... నో ఎంట్రీ

**తిరుమల:**

12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతించకూడదని టీటీడీ నిర్ణయించింది. తిరుమల ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు గాను టీటీడీ నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరిగాయి. ఈ నెల 24న 28వ మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. ఈ ఈ నెల 29న తిరుమల ఘాట్ రోడ్డు ఆరో మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 15 మంది కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు గాయపడ్డారు. తిరుమల ఘాట్ రోడ్డులో వరుస ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఘాట్ రోడ్డులో వాహనాల పర్యవేక్షణకు పోలీస్, విజిలెన్స్ , ట్రాన్స్ పోర్టు, విభాగాలతో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేసింది టీటీడీ.మరో వైపు 12 ఏళ్లకు పైబడిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డులో వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది. సెల్ ఫోన్ డ్రైవింగ్ , వేగంగా వాహనాలు నడపడం, నిద్రలేమి , ఫిట్ నెస్ లేని వాహనాలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు. ఘాట్ రోడ్డులో ఫిట్ నెస్ లేని వాహనాలు ప్రమాదాలకు కారణంగా మారుతన్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో 12 ఏళ్లు దాటిన వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి అనుమతి ఇవ్వకూడదని టీటీడీ నిర్ణయం తీసుకుంది.

# జూన్ 8 న ముహూర్తం

**హైదరాబాద్ :**

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ లో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ ఆయన చేరిక దాదాపు ఖరారైందని జూపల్లి అనుచరగణం చెబుతోంది. జూన్ 8న జూపల్లి కృష్ణారావు.. ఆయనతో పాటు వనపర్తి జిల్లా నేతలు మేఘారెడ్డి, కిచ్చారెడ్డిలతో పాటు మరికొంత మంది కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలుస్తోంది. మరోవైపు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ లోనే చేరుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరు నేతలు బీఆర్ఎస్ నుంచి బహిష్కరింపబడ్డారు. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సోమవారం.. ఖమ్మంలో కాంగ్రెస్ బలంగా ఉందని చేసిన వ్యాఖ్యలు ఈ ఇద్దరి చేరికలను స్పష్టం చేశాయి. తొలుత వీరిద్దరూ కలిసి కేసీఆర్ వ్యతిరేక శక్తులతో కొత్త రాజకీయ శక్తిగా అవతరించి రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి 10-15 సీట్లను కైవసం చేసుకోవాలనున్నారని నిన్నటి వరకూ జరిగిన చర్చ. కానీ.. ఇప్పుడీ ఆలోచన మానుకున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘ చర్చల అనంతరం ఇద్దరూ కాంగ్రెస్ గూటికి చేరాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. జూపల్లి సొంత నియోజకవర్గమైన నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ లోని అనుచరులు, అభిమానుల అభిప్రాయాలతో పాటు.. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వనపర్తి, నాగర్ కర్నూల్, అలంపూర్, గద్వాల, అచ్చంపేట నియోజకవర్గాల్లో జూపల్లి సపోర్టర్స్ అభిప్రాయాలతో కాంగ్రెస్ లో చేరాలన్న తుది నిర్ణయం తీసుకున్నారు. జూపల్లి కాంగ్రెస్ లో చేరడం ఖాయమని ఆయన సన్నిహితులు, అనుచరులు బహిరంగంగానే పేర్కొంటున్నారు. ఖమ్మంలో జూన్ 20వ తేదీ లోగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభ జరగనుంది. ఆ సభ అనంతరం పొంగులేటి, ఆయన అనుచరులు కాంగ్రెస్ లో చేరికపై ప్రకటన చేస్తారని తెలుస్తోంది. జూన్ నెలాఖరులోగా ఖమ్మంలో మరో బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్ ముఖ్యనేతల సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరే అవకాశాలున్నాయని సన్నిహితులు చెబుతున్నారు. ఈ ఇద్దరు నేతలను ముందు బీజేపీ తమ పార్టీలో చేర్చుకోవాలని విశ్వ ప్రయత్నం చేసింది. కానీ.. కర్ణాటక ఎన్నికల ఫలితంతో ఇద్దరు నేతల అనుచరులు కాంగ్రెస్ లోనే చేరాలని ఒత్తిడి చేస్తుండటంతో కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రజలు కూడా కాంగ్రెస్ లో చేరితేనే బాగుంటుందని పొంగులేటి స్వయంగా చేయించుకున్న సర్వేలో తెలిపారు. మొత్తానికి ఈ ఇద్దరు కాంగ్రెస్ లో చేరి.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగితే తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# పేదలు వర్సెస్ పెత్తందార్లు

**ఒంగోలు :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ ఈ మధ్య కాలంలో కొత్త నినాదం ఎత్తుకున్నారు. పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నారు. క్లాస్ వార్ లో ఎవరు ఎవరివైపు ఉంటారో తేల్చుకోవాలని పదే పదే చెబుతున్నారు. ఈ డైలాగు పేదలను ఆకట్టుకునేందుకే కావచ్చు. కానీ పెత్తందార్లు కూడా హర్ట్ అయ్యే అవకాశం లేకపోలేదు. నిజానికి పేదలందరూ గంపగుత్తగా ఓట్లేసే అవకాశాలు తక్కువ. మెజారిటీ ఓట్లు దక్కవచ్చు. లేకుంటే అదీ లేదు. ఎందుకంటే ప్రస్తుత ఎన్నికలు మద్యం, డబ్బుతో పాటు కులం కూడా పనిచేస్తాయనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇప్పటికే పథకాలను పేదలకు ఇస్తూ జగన్ ప్రజా ధనాన్ని పప్పు బెల్లాలుగా మార్చారన్న కామెంట్స్ కొన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంలో పదవులు దక్కక అనేక మంది అసంతృప్తి, అసహనంతో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పేరిట నామినేటెడ్ పదవులను పంచుతుండటం, నామినేటెడ్ కాంట్రాక్టు పనులను కూడా వారితో పాటు మహిళలకు అప్పగిస్తుండటంతో ఒకింత ఆగ్రహంతో పెద్దరెడ్లంతా ఉన్నారు. మొన్న తిరుగుబాటు చేసిన ముగ్గురిలో ఇద్దరు రెడ్లే కావడం ఇందుకు ఉదాహరణగా కొందరు చెబుతున్నారు. అయితే పోలింగ్ రోజు పేదలే పోలింగ్ బూత్‌ల వద్దకు వస్తారని, పెత్తందారులు ఎవరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపరన్న కారణంతోనే జగన్ ఈ నినాదాన్ని ఎత్తుకున్నారని వైసీపీ నేతలే చెబుతున్నారు. అయితే రెడ్డి సామాజికవర్గంతో పాటు మరి కొన్ని వర్గాలు కూడా జగన్ వ్యవహార శైలిని తప్పుపడుతున్నారు. వారు బహిరంగంగా మాట్లాడకపోయినప్పటికీ, వివిధ రూపాల్లో వారు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా జగన్ తీరును కొందరు అభ్యంతర పెడుతూ పోస్టులు పెడుతున్నారు. అభివృద్ధిని పక్కన పెట్టి కేవలం జగన్ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోవడం కోసమే పాకులాడుతున్నారన్న పోస్టులు ఇటీవల కాలంలో ఎక్కువగా కనపడుతున్నాయి. ప్రధానంగా బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, కమ్మ, కాపు, క్షత్రియ సామాజికవర్గం నుంచి జగన్ కు కొంత వ్యతిరేకత కనపడుతుంది. అయితే ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందన్నది మాత్రం ఇంకా స్పష్టంగా తెలియకున్నా కొంత వ్యతిరేకత అయితే ఉందన్న అంచనా వినపడుతుంది.ఇక ఉద్యోగ వర్గాలు కూడా తమకు జీతాలను సకాలంలో చెల్లించకుండా పథకాలకు పంచిపెడుతున్నారన్న అసంతృప్తిలో ఉన్నారు. జీతాలను ఒకటోతేదీన చెల్లించకపోవడం, రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఈ ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోవడంతో ఇప్పటికే ఉద్యోగస్థులు ఉద్యమ బాట పట్టారు. మరోవైపు ఏసీబీ దాడులు సయితం వారికి ఇబ్బందికరంగా మారాయి. వాలంటీర్ల వ్యవస్థతోనూ కొన్ని శాఖల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రెవెన్యూ, ఉపాధ్యాయ వర్గాలు మాత్రం జగన్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నాయన్నది పలు సందర్భాల్లో వ్యక్తమవుతుంది. దీంతో ఈసారి పేదల ఓట్లు ఎటు? అన్న టాపిక్ అయితే మాత్రం ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా నడుస్తుంది. మరో వైపుమచిలీపట్నంలో కూడా పోటాపోటీగా జనసేన, వైసీపీ ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు, లోకేశ్ ల పల్లకీని పవన్ కల్యాణ్, ఇతరులు మోస్తున్నట్లుగా వైసీపీ ఫ్లెక్సీలు వెలిశాయి. వీటికి పోటీగా జగన్‌ను పల్లకీలో మోస్తున్న అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో భారీ ఫ్లెక్సీలను జన సైనికులు పెట్టారు. కోనేరు సెంటర్, బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బ్యానర్లను అధికారులు, పోలీసులు తొలగించారు. అయితే వైసీపీ బ్యానర్లను మాత్రం అధికారులు టచ్ చేయలేదు. మున్సిపాలిటీ సిబ్బంది తీరుపై జనసేన కార్యకర్తలు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జన సైనికులకు, మున్సిపల్ అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులను అడ్డం పెట్టుకుని వైసీపీ నీచ రాజకీయాలు చేస్తుందని జనసైనికులు ఆరోపిస్తున్నారు. అనకాపల్లి జిల్లాలో కూడా వైసీపీ, జనసేన ఫ్లెక్సీ వార్ నడుస్తోంది. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రాతినిథ్యం వహిస్తున్న అనకాపల్లిలో వైసీపీ, జనసేన పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తున్నాయి. పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేరుతో బ్యానర్లు వెలిశాయి. దీంతో సీఎం జగన్ పేరుతో జనసైనికులు ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు.

# లోకేష్ నియోజకవర్గం మార్పు..?

**గుంటూరు :**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రస్తుతం యువగళం పాదయాత్రలో ఉన్నారు. వచ్చే ఏడాది జూన్ నాటికి గాని ఆయన పాదయాత్ర పూర్తయ్యే అవకాశం లేదు. చంద్రబాబు తర్వాత భావినేతగా ఎదగాలంటే లోకేష్ ఆ మాత్రం రిస్క్ చేయక తప్పదు. అయితే ఆయన మంగళగిరి నియోజకవర్గం నుంచి ఈసారి పోటీ చేస్తారా? లేదా? అన్నది హాట్ టాపిక్‌గా మారింది. రెండోసారి కూడా లోకేష్‌ను ఓడించాలన్న ఉద్దేశ్యంతో వైసీపీ హైకమాండ్ తీరు ఉంది. మంగళగిరిలో పోటీ చేస్తే ఓడించడానికి అన్ని రకాల శక్తిసామర్థ్యాలతో పాటు వ్యూహాలను కూడా అధికార పార్టీ అనుసరిస్తుంది. లోకేష్‌ను ఓడించి మానసికంగా దెబ్బతీయడమే కాకుండా, అమరావతిలో తమ పట్టును నిలబెట్టుకోవాలన్న ద్విముఖ వ్యూహంలో జగన్ ఉన్నట్లే కనపడుతుంది. అందుకోసమే రాజధాని అమరావతి ప్రాంతంలో ఆర్ 5 జోన్‌లో యాభై వేల మందికి పైగా జగన్ పట్టాలను నిన్న పంపిణీ చేశారు. పండగలాగా జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దయెత్తున జనం హాజరయ్యారు. వీరంతా మంగళగిరి ఓటర్లుగా త్వరలో మార్చే ప్రక్రియను కూడా అధికార పార్టీ చేపడుతుంది. ఒక్కొక్క కుటుంబంలో ముగ్గురు ఉన్నా లక్షా యాభై వేల ఓట్లుంటాయి. ఇద్దరుంటే లక్ష ఓట్లు ఖచ్చితంగా ఫ్యాన్ గుర్తుపై పడతాయి. దీంతో దాదాపు లక్షకు పైగా ఓట్లు వైసీపీ ఖాతాలో పడినట్లే అనుకోవాల్సి ఉంటుంది. ఇది మంగళగిరి వైసీపీకి పెద్ద ఎస్సెట్‌గా మారబోతుంది. టీడీపీ అభ్యర్థి మళ్లీ గెలుపు కోసం శ్రమించాల్సి ఉంటుంది. అసలే మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ గెలిచి దశాబ్దాలు దాటుతుంది. 1983లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఒకసారి, 1985లో మరొకసారి మాత్రమే అక్కడ టీడీపీకి గెలుపు సాధ్యమయింది. ట్రాక్ రికార్డు కూడా బాగా లేకపోవడంతో ఆ తర్వాత అక్కడ టీడీపీ కూడా పోటీ చేసే సాహసం చేయలేదు. 2014లో టీడీపీ తరుపున గంజి చిరంజీవి, 2019లో నారా లోకేష్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అక్కడ చేనేత సామాజికవర్గానికి చెందిన వారు ఎక్కువ. ఇప్పటికే ఆ సామాజికవర్గానికి చెందిన ముఖ్య నేతలైన మురుగుడు హనుమంతరావుకు ఎమ్మెల్సీ పదవిని, 2014లో పోటీ చేసి ఓటమి పాలయిన గంజి చిరంజీవిని వైసీపీలోకి తీసుకుని జగన్ నామినేటెడ్ పదవి ఇచ్చారు. దీనికి తోడు అదనంగా ఇప్పుడు యాభై వేల మంది ఓట్లు కలుస్తున్నాయి. దీంతో లోకేష్ మంగళగిరిలో మరోసారి పోటీ చేయడంపై సందిగ్దత నెలకొంది. మంగళగిరిలో పోటీ చేయడం రిస్క్ అనే చాలా మంది సీనియర్ నేతలు చంద్రబాబుకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. పాదయాత్ర చేస్తున్నారు కనుక లోకేష్‌ను మరో నియోజకవర్గానికి షిఫ్ట్ చేయడం మంచిదన్న సూచనలు ఎక్కువగా అందుతున్నాయి. ఈ నేపథ్యంలో నారా లోకేష్ కోసం కొన్ని నియోజకవర్గాలను సెలెక్ట్ చేసి ఉంచారని సమాచారం. అందులో భాగంగా గుంటూరు జిల్లాలోని పెదకూరపాడు, విశాఖ జిల్లాలోని రాజాం,



అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గం నియోజకవర్గాలను పార్టీ నేతలను పరిశీలించి ఓకే చేసినట్లు చెబుతున్నారు. మంగళగిరిలో పోటీ చేసి రిస్క్ తీసుకోవడం కంటే సేఫ్ ప్లేస్‌కు షిఫ్ట్ అవ్వడం బెటరన్న అభిప్రాయం చంద్రబాబు కూడా వ్యక్తం చేసినట్లు సమాచారం. అందుకోసమే లోకేష్ అభిప్రాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్న తర్వాత దీనిని ఫైనల్ చేయనున్నారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. వెనక్కు తగ్గితే జగన్ వల్లే నియోజకవర్గం మారారన్న విమర్శలను కూడా చినబాబు ఎదుర్కొనాల్సి ఉంటుంది. అందుకనే ఆయన పోటీ చేయడం, చేయకపోవడం అనేది ఆయన చేతిలోనే ఉంది. డెసిషన్ మాత్రం లోకేష్ దే. అయితే ఆయన మరోసారి రిస్క్ చేసుకుంటారా? అన్నది తేలాల్సి ఉంది.

# గులాబీ హ్యాట్రిక్ పాట్లు...

**హైదరాబాద్ :**



వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టాలని చూస్తున్న బీఆర్ఎస్ కొత్త కొత్త ఎత్తులు వేస్తోంది. గతంలో రెండు పర్యాయాలు ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. అయితే ఈ సారి ఎన్నికలకే ముందే కాంగ్రెస్ అభ్యర్థులతో బీఆర్ఎస్ బేరసారాలు కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కచ్చితంగా గెలుస్తారనుకొనే నేతలతో ముందు నుంచే టచ్‌లో ఉండి.. వారికి అవసరమైతే డబ్బును సమకూర్చేందుకు కూడా సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల అనంతరం వారిని బీఆర్ఎస్‌లో చేర్చుకొనేందుకు ఇప్పటి నుంచే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఈ విషయం ముందే పసిగట్టిన కాంగ్రెస్ హైకమాండ్ కూడా అలర్ట్ అయినట్టు సమాచారం. తమ పార్టీ నేతలు చేజారిపోకుండా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు టాక్. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్?పార్టీ తరపున గెలిచే అభ్యర్థులను ఇప్పట్నుంచే మచ్చిక చేసుకోవాలనేది బీఆర్ఎస్ వ్యూహంగా తెలుస్తోంది.?ఫలితాల అనంతరం సదరు ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్?కండువాలు కప్పేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు.కర్ణాటక ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. క్షేత్రస్థాయిలో ఓటు బ్యాంక్?పెరుగుతున్నట్లు బీఆర్ఎస్?సర్వేలో తేలినట్టు సమాచారం. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో తమ పార్టీకి నష్టంగా బీఆర్ఎస్?భావిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బ్యాంక్?కూడా కాంగ్రెస్?వైపు మళ్లే ఛాన్స్?ఉన్నది. ఇది కంటిన్యూ అయితే బీఆర్ఎస్ ఓటమి పాలయ్యే చాన్స్ ఉంది. అందుకే బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఆకర్ష్?కాంగ్రెస్?పేరిట నేతలకు ఇప్పట్నుంచే గాలం వేస్తున్నారు. ప్రజల్లో గ్రాఫ్?ఉన్న కాంగ్రెస్?లీడర్లతో అంతర్గతంగా ఒప్పందాలు కుదుర్చుకోవాలనే యోచనలో బీఆర్ఎస్ ఉన్నది. అవసరమైతే ఈ ఎన్నికల్లో డబ్బు ఖర్చుపెట్టేదుకు కూడా సిద్ధమేనంటూ పలువురి కాంగ్రెస్ నేతలకు ఇప్పటికే సంకేతాలు అందినట్లు సమాచారం. ముఖ్యంగా ఖమ్మం, మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాల్లో ఇలాంటి పరిస్థితి ఎక్కువగా ఉన్నట్టు సమాచారంస్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్?పార్టీ బీ?ఫామ్?మీద గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్?లోకి చేరారు. ఆర్థిక, పదవులు, పైరవీల హామీలతో చేరినట్లు గతంలో కాంగ్రెస్?పార్టీలో పెద్ద చర్చ జరిగింది. ఆ తర్వాత కూడా 2018 మళ్లీ 12 మంది కాంగ్రెస్?ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి చేరారు. పెద్దమొత్తంలో ఆర్థిక లాభంతో పాటు పదవులు ఆశ, స్వలాభం కోసం అధికార పార్టీలోకి వెళ్లినట్లు కాంగ్రెస్?పార్టీ స్పీకర్?తో పాటు పోలీస్‌స్టేషన్‌లోనూ ఫిర్యాదు చేశారు. అయితే రెండు టర్మ్?లో బీఆర్ఎస్?సులువుగా అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యేలను లాగడం ఈజీగా మారింది. కానీ ఈ సారి రాష్ట్రంలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అనే స్థాయిలో ఎన్నికలు జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఎర వేయడం అంత సులువు కాదనేది పొలిటికల్ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి ఉంటే.. సదరు నేతలు బీఆర్ఎస్ వైపు చూసే అవకాశం లేదన్న విశ్లేషణ కూడా సాగుతోంది.

## హైదరాబాదులో సెల్ఫీ సూసైడ్

**హైదరాబాద్**
జగిత్యాల జిల్లా మెట్పల్లి ప్రాంతానికి చెందిన నరేష్ అనే వ్యక్తి హైదరాబాద్ లో సెల్ఫీ సూసైడ్ చేసుకున్నాడు. కథలపూర్ మండల కేంద్రంలో హీరో షో రూమ్ యజమాని మెట్ పల్లి పట్టణానికి చెందిన నరేష్ హైదరాబాద్ లో సేల్ఫీ వీడియో అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రతాప్ చేతిలో మోసపోయానని ఆత్మహత్య చేసుకున్న సబ్బాని నరేష్. కథాలపూర్ హీరో హోండా షో రూమ్ అధినేత.

## విదేశీ నగదు స్వాధీనం

**రంగారెడ్డి**
శంషాబాద్ ఎయిర్ పోర్టులో సీఐఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్ అధికారుల తనిఖీలు చేస్తూ భారీటా విదేశీ కరెన్సీని పట్టివేసారు. హైదరాబాదు నుండి దుబాయ్ వెళుతున్న సయ్యద్ ఫర్హాన్ అనే ప్రయాణికుడి నుంచి సుమారు 7 లక్షల దుబాయ్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నగదును, నిందితుడిని కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

## ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాన్వాయ్ లో ప్రమాదం

**నిజామాబాద్**
ఆర్మూర్ శివారులోని పెర్కిట్ వద్ద ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాన్వాయ్ లో ప్రమాదం జరిగింది. కౌన్సిలర్ కారును మరో కారు ఢీ కొట్టింది. ఘటనలో కౌన్సిలర్ గంగా మోహన్ తో పాటు మరొకరికి తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం. కారులోని ఎయిర్ బ్యాగ్ ఓపెన్ కావడంతో ప్రాణాపాయం తప్పింది.

## కాంగ్రెస్ భేటీలో ఘర్షణ

**వరంగల్**
వరంగల్ లో కాంగ్రెస్ సమావేశంలో అంతర్గత ప్రజాస్వామ్యం మరో సారి బయటపడింది. బుధవారం నాడు డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అధ్యక్షతన తొలిసారి సమావేశం జరిగింది. భేటీలో ఒక్కసారిగా అంతర్గత విబేధాలు.. గ్రూప్ రాజకీయాలు భగ్గుమన్నాయి. కొండా మురళి సురేఖ, ఎర్రబెల్లి స్వర్ణ వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు పరస్పరం తన్నుకున్నాయి.

## ఎక్సైజ్ శాఖ మాత్రమే బాగా పనిచేస్తోంది

**తిరుపతి**
అభివృద్ధి పైన వైసిపి పార్టీ చర్చకు రావడానికి భయం. ఎపిలో అభివృద్ధి శూన్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆదాయం పెరగడంలేదు. ప్రజల సోమ్ము , ప్రజలకు పంచి గొప్పలు చెప్పుకుంటున్నారు. 4 సంవత్సరాలలో ఎపిలో ఎంతమంది కొత్త వైద్యులు వచ్చారు. ఎన్ని హాస్పటల్స్ కట్టారు. ఢిల్లీ ఆర్ధిక శాఖ మంత్రిగా బుగ్గన మారాడు. అప్పు చేయకుండా ఏరోజు జగన్ ప్రభుత్వం లేదు. ఎపిలో ఉండేది పేరుకే మంత్రులు...ఉన్నారు అంటే ఉన్నారు.. తిట్టడానికి బయటకు వస్తారు. దేశంలో ఎక్కడ పెరగని ధరలు ఎపిలో పెరుగుతుంటాయి. ఎపిలో ఎక్సైజ్ శాఖ మాత్రమే బాగానే పనిచేస్తోంది. మద్యం శాఖ మంత్రికి ప్రపంచ స్థాయిలో అవార్డు ఇవ్వాలి. రిజిస్ట్రేషన్ ఆపేసి మరి కొత్త జీవో తెచ్చి ఆదాయం పెంచుకోవడానికి చార్జీలు పెంచుతున్నారని అయన అన్నారు.

## గన్నవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**గన్నవరం**
గన్నవరం పంచాయతీ నిధుల దుర్వినియోగం జరిగిన దృష్ట్యా సర్పంచ్ నిడమర్తి సౌజన్య చెక్ పవర్ పై జిల్లా పంచాయతీ అధికారి ఎస్ వి నాగేశ్వరనాయక్ మంగళవారం నుంచి నిషేధం విధించారు. గన్నవరం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్లు రూ.1.58 కోట్ల నిధులుదుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలడంతో ఈనిర్ణయం తీసుకున్నామని నాగేశ్వరనాయక్ తెలిపారు. ఈ మేరకు సర్పంచ్ కి రద్దయిన చెక్ పవర్ గుడివాడ డి ఎల్ పి ఓ కు అప్పగించామని ఆయన పేర్కొన్నారు

## ఏసీబీ వలలో గ్రామ కార్యదర్శి పార్ధసారధి

**పాలకొల్లు**
మండలం సగంచెర్వు గ్రామ కార్యదర్శి పార్ధసారధి ఏసీబి వలలో చిక్కుకున్నారు. 2021లో పాలకొల్లు మండలం పాలమూరు గ్రామ పంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ గా పార్ధసారథి పనిచేశారు. ఆ సమయంలో స్మశాన వాటికలో పిచ్చి మొక్కల తొలగింపు పనులను రంగారావు అనే కాంట్రాక్టర్ చేశారు. ఈ పనుల విలువ సుమారు రూ.74 వేలు. ఈ బిల్లు పెండింగ్ లో వుంది. ఆనాటి నుండి నేటి వరకు ఆ బిల్లు కోసం పార్ధసారథి చుట్టూ రంగారావు తిరుగుతుండగా... బిల్లు ఇచ్చేందుకు ఎట్టకేలకు పార్ధసారథి ఒప్పుకున్నారు. మొదటి విడతలో ఇచ్చే రూ.15 వేలు బిల్లుకు రూ.4 వేలు లంచం అడిగారు. ఈనేపథ్యంలో కాంట్రాక్టర్ రంగారావు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి వలలో పార్ధసారథి చిక్కుకున్నారు.

## ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలి

**మదనపల్లె**
సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని జనసేన పార్టీ రాయలసీమ సమన్వయ కమిటీ సభ్యులు గంగారపు రామదాసు చౌదరి డిమాండ్ చేశారు. నేడు మదనపల్లె పట్టణ సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రెండు ఎమ్మెల్సీలు ఎవరికి...

**హైదరాబాద్ :**

తె లంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పదవులు భర్తీ అయ్యేనా..? పదవుల గడువు ముగిసినా తిరిగి కేటాయింపుపై గులాబీబాస్ మౌనం వెనుక మర్మం ఏంటి..? ఉన్న 2 ఎమ్మెల్సీలకు పదులసంఖ్యలోఆశావహులు ఉండగా.. మధ్యలో గవర్నర్ ఆమోదం పై సందేహాలు నెలకొన్నాయి. సో.. ఇన్ని చిక్కుముళ్ల మధ్య పదవుల భర్తీ సస్పెన్స్గా మారింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో ఉత్కంఠ కొనసాగుతోంది. ఇద్దరు ఎమ్మెల్సీలు రాజేశ్వర్‌రావు, ఫారూఖ్ హుస్సేన్‌ల పదవీకాలం శనివారంతో ముగిసింది. ఈ రెండు స్థానాలు ఎవరికి దక్కుతాయన్నది పార్టీనేతల్లో జోరుగా ఊహాగానాలు మొదలయ్యాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో పార్టీ అధినేత కేసీఆర్ ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో ఎమ్మెల్సీగా కౌశిక్‌రెడ్డి పేరు ప్రతిపాదించినా..గవర్నర్ ఆ పేరును తిరస్కరించారు. అప్పటి నుంచి ప్రభుత్వానికి గవర్నర్ మధ్య వార్ కొనసాగుతూనే ఉంది. ఆ తర్వాత మధుసూదనాచారి, గోరటి వెంకన్న లాంటి పేర్లను ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా గవర్నర్ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పరంగా నేతల పేర్లను ఖరారు చేయడంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది.ఎమ్మెల్సీలు రాజేశ్వర్‌రావు, ఫారూఖ్ హుస్సేన్‌లకు గులాబీపార్టీ రెండోసారి అవకాశం కల్పించింది. ఈ ఇద్దరి స్థానాల్లో కొత్తనేతలు వచ్చే అవకాశం ఉందన్న చర్చ కొనసాగుతోంది. ఐతే రెండు పదవుల్లో ఒక మైనార్టీ, మరొకటి బీసీ నేతలకు అవకాశం కల్పించవచ్చనే ప్రచారం నడుస్తోంది. ఈ స్థానాలకోసం పార్టీనేతలు పెద్దయెత్తున ఆశలు పెట్టుకున్నారు. క్రిస్టియన్ మైనార్టీల పేర్లను పరిగణలోకి తీసుకుంటే విద్యాస్రవంతి, రాయ్‌డిన్‌రోచ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇక మాజీ ఖాఖూఅ ఛైర్మన్ ఘంటా చక్రపాణి, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్‌ల పేర్లు తెరపైకి వస్తున్నాయి.అభ్యర్థులపై గులాబీ దళపతి కేసీఆర్ నిర్ణయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో గవర్నర్ కోటాఎమ్మెల్సీ అభ్యర్థులపై స్పష్టత రాకపోవడంతో ఆశావహుల్లో మరింత టెన్షన్ పెరిగింది. మరోవైపు కౌశిక్‌రెడ్డి ఎపిసోడ్, దానికి తోడు బిల్లుల ఆమోదంలో గవర్నర్ వ్యవహరించిన తీరు చూస్తే..ఇప్పట్లో ఆ ఫైల్ పంపిస్తే ఎలాంటి రియాక్షన్ వస్తుందో అనే ఆలోచనలో అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం.

# కొడంగల్ నుంచా..ఎల్ బీ నగరా...

**హైదరాబాద్ :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఇంకా ఎన్నికలకు నెలలు మాత్రమే మిగిలి ఉంది. ఆరు నెలల్లోపు అభ్యర్థులను ఖరారు చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తుంది. ముందుగానే ప్రజల్లోకి వెళ్లడం వల్ల కొంత సానుకూలత ఏర్పడుతుందని ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు సయితం నివేదిక అందించారు. గెలుపు గుర్రాల కోసం ఆయన సర్వేలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పోటీ ఖాయంగా కనిపిస్తుంది. ఆయన ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో... నిజానికి రేవంత్ రెడ్డి ప్రస్తుతం మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన ఎంపీ పదవికి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంది. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచి పోటీ చేస్తారని నిన్న మొన్నటి వరకూ అనుకునే వారు. 2009, 2014లో రేవంత్ రెడ్డి



అక్కడి నుంచే గెలిచారు. అయితే 2018 ఎన్నికల్లో మాత్రం ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. కొడంగల్ నియోజకవర్గం రేవంత్ కు పెట్టని కోట.. కొడంగల్ నుంచి ఈసారి పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇటీవల కొడంగల్ లో ముఖ్యనేత గుర్‌నాథ్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకువచ్చారు. గుర్‌నాథ్ రెడ్డి సీనియర్ నేత. గతంలో ఐదు సార్లు కొడంగల్ నుంచి గెలిచిన నేత. ఇదే తనకు చివరి ఛాన్స్ అని ప్రజల ముందుకు ఆయన వెళుతున్నారు. ఆయన వైఎస్సార్టీపీలోకి వెళతారనుకున్నా ఎందుకో మళ్లీ ఆగిపోయారు. తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. ఆయనే కొడంగల్ టిక్కెట్ ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. తాను అవసరమైతే వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. ఆయన ఎల్బీనగర్, ఉప్పల్ నియోజకవర్గాల్లో ఏదో ఒక దాని నుంచి పోటీ చేసే అవకాశముందని చెబుతున్నారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇతర జిల్లాల ప్రజలతో పాటు సెటిలర్లు ఎక్కువగా ఉండటం తనకు కలసి వచ్చే అంశంగా రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఎల్బీనగర్ అయితే సులువుగా గెలిచే అవకాశముందని సర్వే రిపోర్టులు కూడా అందాయని చెబుతున్నారు. కొడంగల్ అయితే కొంత కష్టపడాల్సి ఉంది. అంతేకాకుండా పీసీసీ చీఫ్ గా ఉండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయాల్సి ఉండటంతో కొడంగల్ అయితే ఇబ్బంది ఎదురవుతుందని భావించి రేవంత్ తన మనసు మార్చుకున్నారని చెబుతున్నారు. రేవంత్ ఎల్బీనగర్ నుంచి పోటీ చేసే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది.

# దశాబ్ది ఉత్సవాలకు నిధులెలా..

**వరంగల్ :**

గ్రామ పంచాయతీలకు రూ.1190 కోట్ల నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మినిస్టర్లు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రకటించారు. మే 23న సీఎస్ ను కలిసి సుదీర్ఘంగా చర్చించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే వారం రోజులు దాటుతున్నా.. ఫండ్స్ రిలీజ్ కాలేదు. దీంతో దశాబ్ది ఉత్సవాల వేళ, ఏర్పాట్లు ఎలా చేసుకోవాలోనని సర్పంచులు టెన్షన్ పడుతున్నారు. మంత్రుల హామీ మాటలకే పరిమితమైందని వాపోతున్నారుదశాబ్ది వేడుకల నిర్వహణలో పంచాయతీల అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం సుమారు రూ. 1,190 కోట్ల మేర ఉన్న బకాయిలను విడుదల చేయాలని నిర్ణయించింది. అయితే ఆ నిధులు ఇప్పటికీ ఆర్థిక శాఖ నుంచి రిలీజ్ కాలేదు. జీపీలకు చేరలేదు. సర్పంచులు సైతం దీన్నే ధ్రువీకరించారు. మే 23న మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రధాన కార్యదర్శిని కలిసి పెండింగ్ బకాయిల విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు మంత్రులిద్దరూ స్పష్టం చేశారు. వారం దాటిపోయినా ఆ నిధులు రిలీజ్ కాలేదు. దీంతో దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు, పనులు ఎలా చేయాలోనని సర్పంచులు, పంచాయతీరాజ్ అధికారులు టెన్షన్ పడుతున్నారు. అప్పుల పాలైన సర్పంచులు సర్పంచులకు గ్రామ పంచాయతీల నిర్వహణ భారంగా మారింది. అభివృద్ధి పనులు, ట్రాక్టర్ల కొనుగోలు కోసం అప్పులు చేశారు. నెల వాయిదాల పద్ధతిలో యంత్రాలను సమకూర్చుకున్నారు. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నారు. కానీ ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో ఈఎంఐల చెల్లింపు భారంగా మారింది. దీంతో వినతులు, ఆందోళనల రూపాల్లో సర్పంచులు వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ పంచాయతీలుగా తెలంగాణ గ్రామాలను ఎంపికచేసి అవార్డులు ఇవ్వడంతో రాష్ట్ర అధికారులు, మంత్రులు మురిసి పోయినా.. క్షేత్రస్థాయిలో పేరుకుపోయిన అప్పులు, సర్పంచుల బాధలను మాత్రం పట్టించుకోవడం లేదు. మంత్రులు హామీ ఇవ్వడంతో ఇప్పుడైనా నిధులు వస్తాయని భావించినా, అది మాటల వరకే పరిమితమైందని సర్పంచులు పేర్కొంటున్నారు .కేంద్ర నుంచి ఎప్పటి కప్పుడు నిధులు రిలీజ్ అవుతున్నట్లు రాష్ట్ర అధికారులే అంగీకరిస్తున్నారు. ఈ నిధుల వినియోగం కోసం ప్రత్యేకంగా సర్పంచులు, ఉప సర్పంచులు కోసం తెరిచిన ఖాతాలకు డిజిటల్ ‘కీ’లను కూడా అధికారులు ఇచ్చారు. కానీ గ్రామ సర్పంచులకే తెలియకుండా నిధులను రాష్ట్ర ప్రభుత్వం డ్రా చేసుకుని తన అవసరాలకు వాడుకుంటున్నదని, అందుకే గ్రామాల అభివృద్ధికి ఇబ్బందులు ఏర్పడ్డా యంటూ సర్పంచులు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. చివరకు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా చేశారు. ఆసిఫాబాద్ లో 18 మంది సర్పంచులు ఈ అంశంమీదనే మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ‘తెలంగాణ అమలు చేస్తున్నది.. దేశం అనుసరిస్తుంది...’ అంటూ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నా సర్పంచులకు నిధుల విడుదల విషయంలో మాత్రం నిర్లక్ష్యం గానే వ్యవహరిస్తున్నది.ధనిక రాష్ట్రం అని గర్వంగా ప్రకటించు కుంటున్నా, బడ్జెట్‌లో ఏకరువు పెడుతున్నా సకాలంలో ఉద్యోగులకు జీతాలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని, జీపీలకు నిధులు ఎందుకు రిలీజ్ చేయడంలేదనే విమర్శలు వస్తున్నాయి. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి క్రమం తప్పకుండా నిధులు విడుదలవుతున్నా పంచాయతీల అవసరాలకు ఉపయోగపడడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను చెల్లించడం లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులే చెబుతున్నారు. తెలంగాణకు ఇప్పటివరకు కేంద్రం నుంచి రూ. 10,810.45 కోట్లు వచ్చాయి. రాష్ట్రం తన వాటాగా రూ. 5,838.15 కోట్లను జమచేసింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నమైనదిగా భావించిన ‘పల్లెప్రగతి’ అవసరాలకు దాదాపు రూ. 11,500 కోట్లను విడుదల చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అయినా జీపీలకు ఫండ్స్ రిలీజ్ లో జాప్యంపై విమర్శలు వస్తున్నాయి .ముఖ్యమంత్రి ఆదేశాలతో పల్లె ప్రగతి పనులను సర్పంచులు భుజాన వేసుకుని చేశారు. సర్కారు నిధులు లేకపోవడంతో అప్పులు చేసిమరీ ఉత్సాహంగా పూర్తిచేశారు. కానీ ఈ పనులకు ఖర్చయిన డబ్బుల్ని మాత్రం ప్రభుత్వం ఇప్పటికీ విడుదల చేయలేదు. చెల్లింపులు లేకపోవడంతో అప్పులు తీర్చలేక, జవాబు చెప్పుకోలేక సుమారు 70 మంది వరకు ఆత్మహత్య చేసుకున్నారు. ఇంకొందరు పదవికి రాజీనామా చేశారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్న సమయంలో సర్పంచుల నుంచి నిరసనలు, ప్రతిఘటన రావొద్దని తక్షణం నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రులు చెప్పినా అది ఆ రోజుకే పరిమితమైందన్న చర్చ జరుగుతున్నది.

## వేర్వేరు చోట్ల రెండు మృతదేహాల లభ్యం

**నెల్లూరు**



వెంకటాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కనుపూరు అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. మృతదేహం కనుగొన్న స్థానికులు వెంకటాచలం పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటన పై పూర్తి వివరాలు కోసం దర్యాప్తు చేపట్టారు.
మరో ఘటనలో సర్వేపల్లి కాలువలో ఓ గుర్తుతెలియని మృత దేహం కలకలం రేపింది. నికుల సమాచారంతో ఘటన స్థలనికి చేరుకున్న 6వ నగర పోలీసులు, దర్యాప్తు చేపట్టారు. రెండు రోజుల క్రితం మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతుడి ఎడమ చేతిపై సుమిత్రా, కుడి చేతిపై సుభాషిణి అంటు పచ్చబొట్టు వుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## సమాజ శ్రేయస్సు కోరమండల్ మహిళా క్లబ్ లక్ష్యం

**కాకినాడ**
సమాజ అవసరాలను గుర్తించి తమ వంతు సహాయంగా సేవ చేయడం కోరమండల్ మహిళా క్లబ్ లక్ష్యమని క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్ వెంకట దుర్గావతి పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో కూరగాయల మార్కెట్ వద్ద కోరమండల్ మహిళా క్లబ్ నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ గత 41 రోజులుగా తమ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బాటసారుల వేసవి దప్పికను తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ఎంతో ఉపయుక్తమని అన్నారు. రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్నందున రోడ్ల వెంబడి రాకపోకలు సాగించే బాటసారు లకు మజ్జిగ పంపిణీ చేయాలనే ఉత్తమ ఆశయంతో తమ క్లబ్ సభ్యులు మిట్టమధ్యాహ్నం ఎంతో శ్రమించి మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని వెంకట దుర్గావతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, శ్రీదేవి, లక్ష్మి సృజన ,అంజుమ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీ లో ఫుడ్ పాయిజన్

**అనంతపురం**



అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలం లో ఉన్న ఎస్.ఆర్.ఐ.టి ఇంజినీరింగ్ కాలేజీలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత రాత్రి కళాశాల హాస్టల్లో విద్యార్థులు ఎగ్ రైస్, కర్డ్ రైస్ తిన్నారు. ఆ తరువాత కాసేపటికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. దీంతో ఆందోళన చెందిన హాస్టల్ నిర్వాహకులు సుమారు 30మంది విద్యార్థులను అమరావతి ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యం గోప్యంగా ఉంచుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## నిజామాబాద్‌లో ఆసక్తికర సీన్

**నిజామాబాద్**



నిజామాబాద్ లో ఎవరూ ఊహించని ఆసక్తికర సన్నివేశం జరిగింది. ఎప్పుడూ ఉప్పు నిప్పులా ఉండే నేతలు ఎదురుపడి పలకరించుకున్నారు.
బీఆర్ఎస్ ఎమ్మె?ల్సీ కల్వకుంట్ల కవిత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఒకరినొకరు పలకరించుకున్నారు. అసలే ఢిల్లీ లిక్కర్ కేసులో తరచూ ఈమధ్య బండి సంజయ్ కల్వకుంట్ల కవితను తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు. తాజాగా వీరు ఒకరినొకరు పలకరించుకోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గణేష్‌తోపాటు బీఆర్ఎస్ నేతలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బండి సంజయ్‌కు పరిచయం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య గృహప్రవేశం కార్యక్రమం సందర్భంగా ఈ ఆసక్తికర సన్నివేశం కనిపించింది.

## విశాఖ పోర్టు వద్ద ఉద్రిక్తత

**విశాఖపట్నం**

విశాఖ పోర్టు వద్ద తీవ్ర ఉద్రక్తత పరిస్థితి నెలకుంది. కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు రోడ్డెక్కారు. పోర్టును కార్మికులు ముట్టడించారు. పెదగం ట్యాడ జంక్షన్ నుంచి పోర్టు గేటు వరకు ర్యాలీగా వచ్చిన కార్మికులు ఆ తరువాత పోర్టను దిగ్బంధించారు. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్ప డింది. విషయం తెలుసుకున్న పోలీ సులు భారీగా మోహరించారు. కనీస వేతనాలు చెల్లించాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకో వాలని కార్మికులు నినాదాలు చేశారు. కార్మికుల పోరాటానికి అఖిల పక్షాల పార్టీల నేతలు మద్దతు ప్రకటించారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మొరాయిస్తున్న సర్వర్లు... జనాల ఇబ్బందులు

**విజయవాడ :**

రాష్ట్ర వ్యాప్తంగా భూ రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయి. సర్వర్ల డౌన్ తో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మరో రెండ్రోజుల్లో భూముల విలువ పెరుగుతుండటంతో ప్రజలు రిజిస్ట్రేషన్ ఆఫీసులకు క్యూకట్టారు. ఏపీలో ల్యాండ్ రిజిస్ట్రేషన్లకు అంతరాయం ఏర్పడింది. జూన్ 1 నుంచి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. దీంతో రిజిస్ట్రేషన్ ఆఫీస్ వద్ద రద్దీ పెరిగింది. అయితే సర్వర్లు మొరాయించడంతో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయి. దీంతో జనం ఆఫీసుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. మరో రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుతో పెద్ద ఎత్తున భూలావాదేవీలు జరిపిన వారు రిజిస్ట్రేషన్ల కోసం ఆఫీసులకు క్యూకట్టారు. సర్వర్లు పని చేయకపోవడంతో దస్తావేజులను రిజిస్ట్రేషన్లు చేయడం ఆలస్యం అవుతుందని అధికారులు అంటున్నారు. అయితే రిజిస్ట్రేషన్ ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పలువురు కోరుతున్నారు. నాలుగు రోజుల క్రితం చలానా కట్టినా సర్వర్ డౌన్ తో రిజిస్ట్రేషన్ కాలేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇలా ఇష్టానుసారంగా ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపడం సరికాదని అంటున్నారు. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచొద్దని, నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరుతున్నారు. గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సర్వర్లు మొరాయించడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని గ్రామాల ప్రజలు భూములు అమ్మకం, కొనుగోలు రిజిస్ట్రర్‌లతో పాటు ఈసీలు, నకళ్ల కోసం గూడూరుకు తరలివచ్చారు. అయితే సర్వర్లు మొరాయించడంతో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయి క్రయ, విక్రయాల రిజిస్ట్రర్లు జరగకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆన్‌లైన్ ఈసీలు రాక రిజిస్ట్రేషన్ కాకపోవడం, సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలోనే ఆన్‌లైన్ సర్వర్లు మొరాయించడంతో రిజిస్ట్రేషన్లు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆన్ లైన్ సేవలు సక్రమంగా పనిచేసేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు. చలానాలు పెంచడంతో సామాన్యులపై అధిక భారం పడుతుందంటున్నారు. రిజిస్ట్రేషన్ ధరల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఏపీలో జూన్ 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతూ సీఎం జగన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిన్నటి నుంచి రిజిస్ట్రేషన్ సర్వర్లు డౌన్ లో ఉన్నాయి. జూన్1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నేడు సర్వర్లు అందుబాటులోకి రావడం కష్టమే అని అధికారులు అంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. చలానాల ధర పెరగడంతో తమపై అధిక భారం పడుతుందని భావించి జనం తమ భూముల క్రయ విక్రయాలు త్వరగా చేసుకోవాలని భావిస్తున్నారు. సర్వర్ల మొరాయింపుతో రేపటి నుంచి మాన్యువల్ పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించినట్లుగా సమాచారం. సర్వర్లు మొరాయించడంతో సోమవారం ఉదయం నుంచి భూముల రిజిస్ట్రేషన్ నిలిచిపోయింది. 2010కి ముందు రాష్ట్రంలో మాన్యువల్ పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు నిర్వహించేది.

### రేట్లు పెరిగిది ఇలా

భూముల మార్కెట్ విలువ పెంచాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో విశాఖ లాంటి నగరాల్లో భూముల రేట్లు అమాంతం పెరగనున్నాయి. స్పెషల్ రివిజన్ పేరుతో విలువ పెంపు చేయనున్నారు. పెరిగిన చార్జీలు జూన్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో సర్వర్లు మొరాయిస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. భూముల మార్కెట్ విలువ పెంచాలన్న ఏపీ ప్రభుత్వ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో రద్దీ పెరుగుతోంది. రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో భూములకు రెక్కలు వచ్చే అవకాశం ఉంది. కొత్త జిల్లా కేంద్రాల్లో భూముల రేట్లపై ప్రభావం పడనుంది.

ధరలు పెరిగే ప్రాంతాలు:విశాఖ, గాజువాక, ద్వారకానగర్, గోపాలపట్నం, పెందుర్తి, భీమిలి, ఆనందపురం, మధురవాడ. భూమి విలువ పెంపు ఇలా:డిమాండ్ ఉన్న చోట 60 శాతం, మధ్యస్థంగా ఉన్నచోట 40 శాతం, తక్కువ ఉన్న చోట 30 శాతం మేర భూముల రేట్లు పెంచనున్నట్లు తెలుస్తోంది.

# 37 మందిపై టీఎస్ పీఎస్సీ వేటు

**హైదరాబాద్ :**

పేపర్ లీకేజీ వ్యవహారంపై టీఎస్పీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. సిట్ అరెస్టు చేసిన 37 మంది భవిష్యత్తులో కమిషన్ పరీక్షలు రాసేందుకు వీలులేకుండా డీబార్ చేసింది.

టీఎస్పీఎస్సీ సంచలన నిర్ణయం తీసుకుంది. పేపర్ లీకేజీ కేసులో అరెస్టైన వారిపై కఠిన చర్యలు చేపట్టింది. ఈ కేసుతో సంబంధం ఉన్న 37 మంది అభ్యర్థులను డీబార్ చేయాలని టీఎస్పీఎస్సీ నిర్ణయించింది. పేపర్ లీకేజీ కేసులో సిట్ అరెస్టు చేసిన 37 మందిని భవిష్యత్తులో టీఎస్పీఎస్సీ పరీక్షలు రాసేందుకు అనుమతించమని స్పష్టంచేసింది. అయితే కమిషన్ తీసుకున్న ఈ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే రెండ్రోజుల్లో వివరణ ఇవ్వాలని 37 మందికి నోటీసులు జారీ చేసింది. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ కేసులో దర్యాప్తు సాగేకొద్దీ కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అక్రమ మార్గంలో పేపర్ సంపాదించిన అభ్యర్థులు.. సమాధానాలు తెలుసుకునేందుకు ఏఐ టెక్నాలజీ వినియోగించినట్లు సిట్ గుర్తించింది. లీకేజీకి పాల్పడిన అభ్యర్థులు చాట్ జీపీటీ ను వినియోగించినట్లు విచారణలో తేలింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ కోసం పేపర్లు కాపీ చేసిన తర్వాత నిందితులలో ఒకరు సమాధానాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ముగ్గురు అభ్యర్థులు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లతో పరీక్షా కేంద్రంలోకి రాగా ఏఐ టెక్నాలజీ ద్వారా సమాధానాలను గుర్తించి వారికి పంపిణీ చేసినట్లు గుర్తించారు. పెద్దపల్లిలో డివిజనల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న పూల రమేష్ (35)ను సిట్ అరెస్టు చేయడంతో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రమేష్ లీక్ అయిన మూడు ప్రశ్న పత్రాలను కాపీ చేసి, వాటిలో రెండింటికి సమాధానాలు పొందడానికి టెక్నాలజీని వినియోగించాడని సిట్ గుర్తించింది. జనవరి 22, ఫిబ్రవరి 26న నిర్వహించిన రెండు పరీక్షలకు హాజరైన ఏడుగురు అభ్యర్థులకు ఈ సమాధానాలు అందించడానికి రమేష్ ఈ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. మొత్తం ఏడుగురు బ్లూ టూత్ చెవిలో పెట్టుకుని పరీక్ష హాల్ కు వచ్చారు. పరీక్ష మొదలైన 10 నిమిషాల తర్వాత ఎగ్జామినర్ పేపర్ల ఫోటోలను తీసి రమేష్‌కు పంపినట్లు సిట్ తేల్చింది. మరో చోట తన నలుగురు స్నేహితులతో కూర్చున్న రమేష్, సరైన సమాధానాల కోసం చాట్ జీపీటీని ఉపయోగించాడు. ఆన్సర్స్ ను అభ్యర్థులకు ట్రాన్స్ఫర్ చేశాడు. ఏడుగురు ఒక్కొక్కరు అర్హత సాధించేందుకు రూ.40 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించారని సిట్ అనుమానిస్తుంది. మార్చి 5న జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షకు రమేశ్‌కు చాట్‌జీపీటీ ఉపయోగించాల్సిన అవసరం రాలేదని, ముందే లీకైన పేపర్ ను పూల రవికిషోర్ నుంచి అందినట్లు సిట్ తేల్చింది. ఈ ప్రశ్నపత్రాన్ని రమేష్ 30 మందికి పైగా 25 లక్షల నుంచి 30 లక్షలకు అమ్మినట్లు పోలీసుల విచారణలో తెలిసినట్లు సమాచారం.

# జేడీఎస్, బీఆర్ ఎస్ కు మధ్య పెరిగిన దూరం

**బెంగళూరు :**

భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ జాతీయ రాజకీయల ఆలోచనలు ఇప్పటివి కావు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆయన జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టారు. చక్రం తిప్పాలని చాలా ప్రయత్నాలు చేశారు. 2018 ఎన్నికలకు ముందు ఫెడరల్ ఫ్రంట్ పేరుతో చాలా రాష్ట్రాలు తిరిగారు. 2018 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా వెళ్లి వచ్చారు. ఇక సమయం కలిసి వచ్చిందని.. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ గా మార్చేసిన తర్వాత పార్టీ కోసం సొంత విమానం కొని ఆయన విస్తృత పర్యటనలు చేశారు. ఈ పర్యటనల్లో ఆయనతో చాలా మంది కలసి వచ్చారు. అలాంటి పార్టీలను ఇప్పుడు కేసీఆర్ పట్టించుకోడం లేదు. దీంతో ఎంతో కష్టపడి దగ్గరకు చేసుకున్న మిత్రులు దూరమైపోతున్నారు. కానీ కేసీఆర్ మాత్రం.. పట్టించుకోవడం లేదు. తాజాగా జేడీఎస్ .. బీఆర్ఎస్ నుంచి పూర్తిగా దూరమైనట్లుగా కనిపిస్తోంది. కేసీఆర్, కుమారస్వామి మధ్య స్నేహం జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించింది. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చే ప్రకటన మొదలు.. వరుసగా పలు సందర్భాల్లో కేసీఆర్‌తో కుమారస్వామి భేటీ అయ్యారు. బీఆర్ఎస్ పేరును ప్రకటించినప్పుడు, టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ కేసీఆర్ సంతకం చేసినప్పుడు కుమారస్వామి ఆయన పక్కనే ఉన్నారు. కర్నాటకలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని నాడు కేసీఆర్ అన్నారు. అక్కడి ప్రచారానికి తమ ఎమ్మెల్యేలు, ఎంపీలను పంపుతామని చెప్పారు. కర్నాటక ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా బీఆర్ఎస్‌తో కలిసి తమ పార్టీ పని చేస్తుందని కుమారస్వామి చెప్పుకొచ్చారు. తర్వాత ఢిల్లీలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ప్రారంభ కార్యక్రమానికి కుమారస్వామి హాజరయ్యారు. కానీ ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ తొలి బహిరంగ సభకు కుమారస్వామి రాలేదు. అప్పట్నుంచీ ఇద్దరి మధ్య గ్యాప్ మొదలైంది. కానీ ఈ వార్తలను ఖండించిన కుమారస్వామి.. ఉత్తర కర్నాటకలో రాజకీయ రథయాత్ర చేస్తున్నందున రాలేకపోయానని వివరణ ఇచ్చుకున్నారు. తన తండ్రి దేవెగౌడ తర్వాత అంతటి మార్గదర్శి కేసీఆరేనని చెప్పుకొచ్చారు. కానీ ఆ తర్వాత మళ్లీ కలిసింది లేదు. కారణం ఏదైనా.. జేడీఎస్ కర్ణాటక ఎన్నికల్లో అనుకున్నంతగా విజయం సాధించలేదు. డబ్బులు లేక పాతిక సీట్లలో నెగ్గలేకపోయామని కుమారస్వామి అసంతృప్తి వ్యక్తం చేశారు . ఆ అసంతృప్తి కేసీఆర్ మీదేనని.. ఆర్థిక సాయం చేస్తానని చేయలేదన్న అభిప్రాయాలు కర్ణాటక రాజకీయాల్లో వినిపించాయి. ఇప్పుడు జేడీఎస్ బీజేపీకి దగ్గరవుతున్నట్లుగా కనిపిస్తోంది. అన్ని బీజేపీని వ్యతిరేకించే రాజకీయ పార్టీలు .. పార్లమెంట్ కొత్త భవనం ప్రారంభానికి గైర్హాజర్ అయితే.. జేడీఎస్ సుప్రిమో దేవెగౌడ మాత్రం హాజరయ్యారు. దీంతో కేసీఆర్‌కు ఇక జేడీఎస్ పూర్తిగా దూరమైనట్లేనని రాజకీయవర్గాలు అంచనాకు వచ్చాయి. ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు ప్రారంభోత్సవ సమయంలో కేసీఆర్, కుమారస్వామి మధ్య కర్నాటక ఎన్నికలపై చర్చ జరిగిందని బీఆర్ఎస్ లీడర్లు చెబుతున్నారు. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ఇద్దరి మధ్య గ్యాప్? పెంచాయని భావిస్తున్నారు. జేడీఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఆర్ఎస్ అనుకుంది. కానీ టిక్కెట్లు కేటాయించేందుకు కుమారస్వామి నిరాకరించారు. దీంతో కుమారస్వామి మద్దతు లేకుండా పోటీ చేయటం కంటే సైలెంట్?గా ఉండటమే బెటర్ అని బీఆర్ఎస్ భావించిందని. టిక్కెట్లు కేటాయించకపోవడం వల్లనే కర్ణాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేయలేదని అంటున్నారు. ఈ అసంతృప్తి కారణంగానే జేడీఎస్‌కు ఎలాంటి సాయం కేసీఆర్ చేయలేదనిఅంటున్నారు. ఈ కారణంగా ఇద్దరి మధ్య గ్యాప్ పెరిగిపోయిందని అంటున్నారు. కారణం ఏదైనా కుమారస్వామితో కలిసి ..బీఆర్ఎస్ పయనం ఉండేలా చేసేందుకు కేసీఆర్ చాలా ప్రయత్నాలు చేశారు. కానీ అవన్నీ ఇప్పుడుప్ర్షుయోజనం అయ్యాయి. అయితే కేసీఆర్ కూడా ఇప్పుడు జేడీఎస్‌తో మళ్లీ సంబంధాలు పెంచుకోవాలని అనుకోవడం లేదు.

# మళ్లీ వీధి కుక్కల దాడి

**హైదరాబాద్ :**



హైదరాబాద్ లో వీధికుక్కలు రెచ్చిపోతున్నాయి. పాతబస్తీలో బాలుడిపై వీధి కుక్క దాడికి పాల్పడింది. దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డైంది. హైదరాబాద్ మరోసారి వీధికుక్కలు రెచ్చిపోయాయి. పాతబస్తీ సంతోష్ నగర్‌లో బాలుడిపై వీధి కుక్క దాడి చేసింది. స్థానికులు వెంటనే స్పందించి వీధి కుక్కను తరమడంతో బాలుడికి పెద్ద ప్రమాదం తప్పింది. అనంతరం గాయపడిన బాలుడిని నారాయణగూడ ఆసుపత్రికి తరలించారు. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణలో వీధి కుక్కలు రెచ్చిపోతున్నాయి. నిత్యం ఎక్కడో ఓ చోట దాడికి పాల్పడుతున్నాయి. చిన్న పిల్లలు కనిపిస్తే విచక్షణారహితంగా కరుస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ లో మరో చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేశాయి. పటాన్ చెరులోని మార్కెట్ లో మాహీర అనే ఆరేళ్ల బాలికపై వీధి కుక్కల దాడిచేశాయి. చిన్నారి గట్టిగా అరవడంతో స్థానికులు స్పందించి వీధి కుక్కలను తరిమివేశారు. ఈ ఘటనలో చిన్నారికి తీవ్రంగా గాయపడింది. కుక్కల దాడిలో బాలిక తల, వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. బాలికను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం మరో ఆసుపత్రి తరలించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి కుక్కల స్వైర విహారం పెరిగిపోయిందని స్థానికులు అంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వీధికుక్కల తరలింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారుతెలంగాణలో వీధి కుక్కలు దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు విడిచారు. కొద్ది నెలల క్రితం అంబర్ పేటలో ప్రదీప్ అనే బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటనలో బాలుడు చనిపోయాడు. తండ్రి పని చేస్తున్న కారు సర్వీస్ సెంటర్ కు కొడుకును తీసుకురాగా బాలుడి కుక్కలు దాడికి పాల్పడ్డాయి. ఈ వీడియో సోషల్ మీడియాల వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇటీవల కాజీపేటలో ఓ బాలుడిని వీధి కుక్కలు దాడి చేసి చంపాయి. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సునీత, మల్కాన్ దంపతులు అజ్మీర్ వెళ్లేందుకు తమ కుమారుడితో కాజీపేట రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. చోటూ బహిర్భూమి కోసం పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్లగా.... వీధి కుక్కలు బాలుడిపై దాడి చేశాయి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. హైదరాబాద్ లోని కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీఆర్డీఓ టౌన్‌షిప్‌లో ఐదు వీధి కుక్కలు మూడేళ్ల బాలుడిపై దాడి చేశాయి. దీంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గమనించిన స్థానికులు బాలుడిని ఆస్పత్రికి తీసుకెళ్లారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాలుడు ట్యూషన్ నుంచి ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగింది.

# ఆకాంక్ష నుంచి ఆచరణకు-పదేళ్ల తెలంగాణ

**హైదరాబాద్ :**

ఉద్యమ దశ నుంచి తెలంగాణ అకాంక్ష ఆచరణ రూపు దాల్చి పదో ఏట అడుగిడుతోంది. పదేళ్ల క్రితం పార్లమెంటు సాక్షిగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది. సుదీర్ఘ కాలం పాటు సాగిన తెలంగాణ పోరాటాలు ఫలించి 2014 జూన్2న కొత్త రాష్ట్రం ఆవిర్భవించింది. పోరాటం హింసా మార్గం పట్టకపోవడంతోనే లక్ష్యం నెరవేరింది. మలి దశ ప్రత్యేక తెలంగాణ పోరాటానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. పోరాటాలు, ఆందోళనలు, ఉద్యమాలు ఎన్ని జరిగినా అవన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా, అహింసాయుతంగానే సాగాయి. రాజకీయ ఒత్తిళ్లు, వ్యూహాలు ఫలించి ప్రత్యేక రాష్ట్రం నెరవేరింది. ఈ క్రమంలో 2009–14 మధ్య జరిగిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయి. తెలంగాణ పోరాటంలో చివరి నాలుగేళ్లు అత్యంత కీలకం. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండో సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటికే ఎనిమిదేళ్ల క్రితం ప్రత్యేక తెలంగాణ లక్ష్యంతో పురుడు పోసుకున్న ఉద్యమ పార్టీ టిఆర్ఎస్ కూడా 2009 నాటికి కొత్త రాజకీయ వ్యూహాలను వెదుక్కోవాల్సిన పరిస్థితిలో ఉంది. ఆ పార్టీలో అంతకు ముందు ఉన్న ఉత్సాహం తగ్గిపోయింది. 2009 సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన కొద్ది రోజులకు రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ముఖ్యమంత్రిగా రోశయ్య బాధ్యతలు చేపట్టారు. అలాంటి సమయంలో కేసీఆర్ కొత్త అస్త్రాలను ఎక్కుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనే తమ లక్ష్యమని ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటానికి అదే సరైన సమయమని భావించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీలో అధికారాన్ని దక్కించుకోడానికి వేర్వేరు వ్యక్తుల మధ్య పోరాటాలు జరుగుతున్న సమయంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని ఎత్తుకోవడం కేసీఆర్‌కు లాభించింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ నాయకత్వం కూడా తప్పనిసరి పరిస్థితుల్లో కేసీఆర్ నినాదానికి మద్దతివ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, అధికార పీఠాన్ని దక్కించుకోడానికి ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్న సమయంలో కేసీఆర్ దూకుడు పెంచారు. కేవలం రెండున్నర మూడు నెలల వ్యవధిలోనే అగ్గిరాజేశారు. కేసీఆర్ రాజకీయ వ్యూహాలను అంచనా వేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు కేసీఆర్ డిమాండ్‌కు మద్దతివ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు కేసీఆర్ ఆమరణ దీక్షకు పిలుపునివ్వడంతో తెలంగాణలో శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన చెందాయి. మలిదశ పోరాటంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలు ఢిల్లీ వరకు పాకాయి. న్యాయవాదులు, విద్యార్థులు ఢిల్లీలో ఏకంగా పార్లమెంటును ముట్టడించే ప్రయత్నం చేశారు. 2009డిసెంబర్‌లో న్యాయవాదుల జేఏసీ చేపట్టిన ఆందోళన పార్లమెంటును తాకడంతో కేంద్రం అప్రమత్తమైంది. తెలంగాణలో నెలకొన్న పరిస్థితులు అదుపు తప్పుతాయనే ఆందోళనతో 2009 డిసెంబర్ 9న కేంద్ర హోంమంత్రి చిదంబరం కేంద్రం తరపున ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 2009 డిసెంబర్ 9 ప్రకటనతో అటు ఆంధ్రాలో పరిస్థితులు ఆందోళన ఉద్రిక్తంగా మారాయి. రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు మొదలయ్యాయి. తెలంగాణలో నెలకొన్న పరిస్థితుల్ని చక్కబెట్టడానికి కేంద్రం చేసిన ప్రకటనతో ఆందోళనలు తగ్గుముఖం పడతాయని కేంద్రం భావిస్తే దానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో కూడా ఆందోళనలు మొదలయ్యాయి. రెండు వారాల తర్జన భర్జన తర్వాత డిసెంబర్ 23న కేంద్రం మరో ప్రకటన చేసింది. సంప్రదింపుల ద్వారా పరిష్కార మార్గాన్ని కనుగొంటామని ప్రకటించింది. ఆ తర్వాత నాలుగేళ్ల పాటు రెండు ప్రాంతాల్లో ఉధృతంగా ఉద్యమాలు నడిచాయి. చివరకు 2013 ఆగస్టులో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయించడంతో మలిదశ తెలంగాణ పోరు ఓ దారికి వచ్చింది. చివరకు 2014 ఫిబ్రవరిలో పార్లమెంటు సాక్షిగా కొత్త రాష్ట్ర ఏర్పాటు సాకారమైంది. ఈ క్రమంలో రాష్ట్రం ఏర్పాటయ్యే వరకు అడుగడుగున అనేక అవాంతరాలు ఎదురైనా చివరకు తెలంగాణ ప్రజల స్వప్నం నెరవేరింది. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటం ఏ మాత్రం హింసాత్మకం కాకుండా, ఉద్యమాన్ని ఉక్కు పాదంతో అణిచి వేసే అవకాశాన్ని పాలకులకు ఇవ్వకుండా జాగ్రత్తగా నడిపించడంతోనే లక్ష్యాన్ని చేరుకోగలిగింది.

# కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**ఏలూరు**

ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి బుధవారం నాడు ఏలూరు, జంగారెడ్డి గూడెం, పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ డిఎస్పీ, ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్పీ మాట్లాడుతూ దర్యాప్తులో ఉన్న కేసులలో త్వరితగతిన దర్యాప్తును పూర్తి చేసి, ముద్దాయిలను అరెస్టు చేయాలని అన్నారు. ఛార్జ్ షీట్ లను సంబంధిత కోర్టు లలో ఫైల్ చేసి బాదితులకు న్యాయం చేయాలని, పెండింగ్ ట్రయల్ లలో ఉన్నటువంటి కేసులలో ముద్దాయిలు కోర్టు కు హాజరయ్యేలగా చూడాలని ఆదేశించారు. పెండింగ్ ఎన్.బి.డబ్ల్యు లను అమలు చేయాలి. సాక్షులను సకాలంలో కోర్టు ఎదుట హాజరపరిచి సంబంధిత కేసులలో సాక్షులను సాక్ష్యం ఇప్పించాలని అన్నారు.

ప్రాధాన్యత కలిగిన కేసులలో సంబంధిత అధికారులు స్వయంగా కోర్టుకు హాజరై సాక్షులకు కేసు వివరాలను తెలియ చేయాలి. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధను కనపరిచి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, , డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఎస్ ఐ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# నిలువునా ముంచుతున్న నకిలీ విత్తనాలు

**కర్నూలు :**

కిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచుతున్నాయి. తక్కువ ధరకు వస్తు?న్నాయనే ఆశతో కొనుగోలు చేసి నష్టాలపాలౌతున్నారు. వేసవి దుక్కులు ప్రారంభం నుంచే నకిలీ మాఫియా తమ కార్యకలాపాలను విస్తరింపజేసేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఏడాదికేడాది అసలు విత్తన కంపెనీలను పోలినట్లుగా తయారు చేస్తూ.. ప్యాకింగ్ లో ఎలాంటి తేడా లేకుండా జాగ్రత్త పడుతూ వాటిని రైతులకు అంటగడుతున్నారు. ఫలితంగా రైతులు నిలువునా మునుగుతున్నారు. నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకుని మరీ దందా సాగిస్తున్నారు. కొందరు బస్సులు, ఇతర వాహనాల్లో తరలిస్తున్న వారిని విజిలెన్స్, వ్యవసాయ, పోలీసు శాఖలు సమన్వయంతో పట్టుకుంటున్నారు. అయితే వీటిని పూర్తిస్థాయిలో నకిలీ విత్తనాలకు బ్రేకులు వేయడం లేదనే విమర్శలున్నాయి. వేయలేకపోతున్నారనే విమర్శలున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 నియోజక వర్గాలు, 57 మండలాలు, 921 రెవెన్యూ గ్రామాలు, 993 పంచాయతీలున్నాయి. 40.52 లక్షల జనాభా, 9.06 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉంది. ప్రతి ఏడాది ఖరీఫ్ సీజన్ కు ముందుగానే నకిలీ విత్తనాలు మాఫియా పుణ్యమానీ పురుడు పోసుకుని రైతులను నట్టేటా ముంచేందుకు సిద్ధం చేస్తోంది. మే మాసం చివరి వారం నుంచే ఈ తంతు ప్రారంభించి జూన్ మాసంలో రైతులకు అంటగడుతోంది. రైతులు తొలకరి చినుకులు పడగానే విత్తనాలు వేసి దిగుబడి కోసం ఎదురు చూసే సమయానికి నష్టపోయామని తెలిసి బోరున విలపించడం అనవాయితీగా మారింది. ఉమ్మడి జిల్లాలో 20 నుంచి 40 జిన్నింగ్ మిల్లులు ఉండడం, ప్రముఖ వ్యాపారులు సీడ్ఆర్గనైజర్ల



పేరిట మాఫియాగా ఏర్పడి నాసిరకం విత్తన సరఫరా చేస్తున్నారు. ఏపీ, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో సామ్రాజ్యాన్ని విస్తరించి దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే గతేడాది నకిలీ పత్తి విత్తన వినియోగంతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షలాదిఎకరాల్లో పంటను కోల్పోయారు. సీడ్ ఆర్గనైజర్లు,దళారులు, దుకాణ దారులతో కూడిన మాఫియా పటిష్ట నెట్వర్క్ ను ఏర్పరచుకుని తమ కార్యకలాపాలను సజావుగా సాగిస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా వాటిని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది.విత్తనోత్పత్తి క్రమంలో నాణ్యతపై లేబొరేటరీల్లో పరీక్షించాలి. వ్యవసాయాధికారి మూడుసార్లు తనిఖీ చేయాలి. ఈ పంటలను ప్రత్యేకంగా కోసి ప్రాసెసింగు తీసుకురావాలి. వీటిని డీఎన్ఏ పరీక్షలో గానీ, గ్రోఔట్ ద్వారా పరీక్షించి నాణ్యతను, జెనెటిక్ ప్యూరిటీని నిర్ధారిస్తారు. ఈ ప్రక్రియలో ఎక్కడ లోపం జరిగినా 98-99 శాతం నాణ్యత లేకపోయినా అది నాసిరకం కిందరకు వస్తుంది. విత్తనాల్లో మొలక శాతం 65 నుంచి 90 వరకు ఉండాలి. పత్తిలో మొలకశాతం 75 ఉండాలి. అంతకంటే తక్కువుంటే నాసిరకం గానీ, నకిలీ కింద లెక్కగడుతారు. అలాగే పత్తిలో బీటీ ప్రొటీన్ 90 శాతం ఉండాలి. ఈ మేరకు నాణ్యత ఉన్న వాటినే కంపెనీలు రైతులకు విక్రయించాలి. అంతేకాకుండా విత్తనాల ప్యాకెట్ల లేబుల్ పై ఆ విత్తనం నిర్దేశిత ప్రాంతానికిసరిపోతుందో లేదో విశదీకరించాలి. నాణ్యత శాతం, మొలక, తేమ శాతం, పత్తికి బీటీ ప్రొటీన్ శాతం వంటివి ఉండేలా చూడాలి. లాట్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. పత్తికి జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీ ధ్రువీకరణ ఉండాలి. ఇవి ఉంటేనే నాణ్యమైన విత్తనంగా గుర్తిస్తారు. జనరల్ సీడ్ సర్టిఫికేషన్ స్టాండర్డ్స్ ప్రకారం ప్రయివేట్ వెరైటీలకు ఆయా కంపెనీల స్వీయ ధ్రువీకరణ చేసుకుంటే చాలు లైసెన్స్ వచ్చినట్టే. ఆ విధంగా విత్తన చట్టం వెసులుబాటు కల్పిస్తోంది. అయితే స్వీయ ధ్రువీకరణ, విత్తనోత్పత్తి మీద నియంత్రణ విత్తన చట్టంలో లేకపోవడాన్ని ఆసరాగా తీసుకుని కొన్ని కంపెనీలు నకిలీ వరిలో విత్తన దందాకు తెరతీస్తూ రైతుల్ని నట్టేట ముంచుతున్నాయి.అక్రమార్కులు, వ్యాపారులు కుమ్మక్కై నిర్దేశిత ప్రమాణాల ప్రకారం లేని విత్తనాలను, గడువు ముగిసిన విత్తనాలను, స్థానికంగా తయారు చేసిన విత్తనాలను పెద్ద ఎత్తున రైతులకు అంటగడుతూ విత్తన మాఫియా జేబులు నింపుకుంటోంది. ప్రభుత్వ విత్తనాలు చాలినన్ని లభించకపోవడం, నకిలీ విత్తనాలు తక్కువ ధరకు లభిస్తుండంతో రైతులు వీటిని కొని మోసపోతున్నారు. వీటి విక్రయాల్లో వాళ్ల పేరుగాంచిన కంపెనీల అసలును పోలిన అందమైన లేబుళ్లను ముద్రించి ఆకర్షణీయమైన ప్యాకింగ్ లతో రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. సాధారణంగా ఏ విత్తనాల ఖరీదు ఎక్కువగా ఉంటుందో ఆ విత్తనాలకు సంబంధించే నకిలీ విత్తనాలు పుట్టు కొస్తుంటాయి. కొంతమంది ఆర్గనైజర్లు, దళారులు కుమ్మకై ఉత్పత్తి చేస్తున్న నకిలీలో సింహభాగం పత్తి విత్తనం కావడం గమనార్హం. ఉదాహరణకు ఒక ఎకరాలో పత్తి సాగుకు ఏకంగా రూ.1,500 విలువైన విత్తనాలను విత్తాల్సి ఉంటోంది.ఈ కారణంగానే ఈ పంటకు సంబంధించి తక్కువ ధరతో నకిలీ విత్తనాలు పుట్టుకొస్తున్నాయి. రైతులు కూడాఎప్పటికప్పుడు ధర తక్కువగా ఉంది కదా అని వాటినే కొనుగోలు చేస్తూ దిగుబడి రాక మోసపోతున్నారు. ఈ సారి పత్తి సాగు మరింత పెరుగుతుందనే అంచనాల నేపథ్యంలో నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్ ను ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే నకిలీ విత్తనాలు ఉత్పత్తి ముఠాలు, కొంత మంది వ్యాపారులు సన్నాహాలు చేసుకునే క్రమంలో పోలీసులకు అడ్డంగా పట్టు పడుతుండడం విశేషం. కర్నూలు జిల్లాలో పత్తిని ఎక్కువగా పశ్చిమ ప్రాంతంలో సాగు చేస్తారు. గతేడాది దాదాపు 3 లక్షల హెక్టార్లలో పత్తి సాగు కాగా, ఈ ఏడాది అదే స్థాయిలో పత్తి సాగు అయ్యే అవకాశాలున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు.జిల్లాకు 15 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరంగా గుర్తించగా ఇప్పటివరకు 8 లక్షలకు పైగా విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా పత్తి మొక్కజొన్న, మిర్చి నూటికి నూరు శాతం ప్రయివేట్ కంపెనీలే సమకూర్చుతున్నాయి. ఇక కంది, వరిలో 50 శాతం కూడా ప్రయివేట్ విత్తనమే. ఇవన్నీ కూడాచట్టం పరిధిలోకి రావు. ఇదే సమయంలో విత్తు కొరత, అధిక ధరలు నకిలీ విత్తన విక్రయాలకు తెర లేపుతున్నాయి. చిన్నాపెద్దా కంపెనీలు నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నాయి. ఈ క్రమంలోనే వీటికి సంబంధించి జిల్లాలో 150 మంది వరకు ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. రైతులకు, కంపెనీలకు మధ్య బ్రోకర్లుగా వ్యవహరిస్తూ కొందరు ఫర్టిలైజర్ దుకాణ నిర్వాహకులు కల్తీ విత్తనాలను అంటగడుతున్నారు. ఇవేమీ తెలియని రైతులు నకిలీ విత్తనాలు వినియోగించి పంట ఉత్పత్తులు రాగా నిండా మునిగిపోతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక బలవణ్మరణాలకు పాల్పడుతున్నారు.గతంలో జిల్లాలో దాదాపు 10 కంపెనీలపై అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకున్నారు. 10 కంపెనీలపై చేసిన దాడుల్లో రీసైక్లింగ్ వ్యవహారం బయటపడింది. ఒక విత్తన డీలర్ ఒక సాధారణ పత్తి విత్తన ప్యాకెట్ అమ్మితే రూ.25 నుంచి రూ.30 ల వరకు లాభం వస్తుంది. అదే బీటీ -3 విత్తన ప్యాకెటు విక్రయిస్తే రూ.500, లూజ్ విక్రయిస్తే కిలోకు రూ. వెయ్యి చొప్పున మిగులుతాయి. ఈ క్రమంలోనే నకిలీ విత్తన వ్యవహారానికి తెర తీస్తూ అనేక ముఠాలు పోలీసులకు అడ్డంగా దొరికిపోతున్నారు.

## సభను విజయవంతం చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే,డాక్టర్ గువ్వల బాలరాజు**

**నాగర్ కర్నూల్**



సభను విజయవంతం చేసిన అచ్చంపేట ప్రజానీకానికి కృతజ్ఞతలు...ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే,డాక్టర్ గువ్వల బాలరాజు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ బుధవారం మధ్యాహ్నం అచ్చంపేట నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ప్రెస్ మీట్ నిర్వహించిన ప్రభుత్వ విప్,అచ్చంపేట ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ నిన్న అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన ధన్యవాద సభను విజయవంతం చేసిన అచ్చంపేట ప్రజానీకానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛంగా సభకు తరలివచ్చారు. ఉహాకందని విధంగా వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

అత్యాధునిక వైద్య సదుపాయాలతో అచ్చంపేటలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించుకోవడం చాలా సంతోషకరం.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశ రాజకీయాల్లో కెసిఆర్ గారు ముందడుగు వేస్తున్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ కోటి ఎకరాల మాగానికి నీరు అందిచారు. కోట్లాది రూపాయలతో అచ్చంపేటలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపనలు తీసుకోవడం జరిగింది. అచ్చంపేట రైతులందరికి సాగునీటి అవసరాల కోసం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2300 కోట్లతో ప్రాజెక్టును మంజూరు చేసారు. నిన్న జరిగిన బహిరంగ సభకు దాదాపుగా 25 వేల నుంచి 30వేల జనాభా వచ్చారు. అచ్చంపేట అభివృద్ధిలో భాగంగా నర్సింగ్ మరియు పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలని మంత్రి ని రిక్వెస్ట్ చేయడం, అయన మంజూరు చేస్తానని వాగ్దానం చేసారు. నా శ్వాస ధ్యాస అంతా అచ్చంపేటకి సాగునీరు అందించడమే లక్ష్యంగా చెప్పారు. ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటాను మరియు ఏ పనికి కూడా వెనుక అడుగు వేయనని అచ్చంపేట ప్రజలకు వాగ్దానం చేస్తున్నాను. రానున్న రోజుల్లో 5000 గృహలక్ష్మి ఇల్లుల మంజూరుకు కృషి. అదేవిధంగా ఈనెల 6 తారీఖున జరగనున్న సీఎం కేసీఆర్ సభను 80,000 మందితో జరుపుతామని చెప్పారు.

## అవినాష్ తప్పుడు సమాచారం ఇచ్చారు

### సునీత లాయర్ పిటీషన్

**న్యూఢిల్లీ :**

వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాశ్‌రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు కొన్ని షరతులను విధించింది. సీబీఐ విచారణకు సహకరించాలని అవినాశ్‌కు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. జూన్ చివరి వరకూ ప్రతి శనివారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీబీఐ ఎదుట హాజరుకావాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని హైకోర్టు అవినాశ్ రెడ్డికి స్పష్టం చేసింది. మరో వైపు వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని అవినాష్ తరుపు న్యాయవాది చెప్పారని.. ఒకవేళ అనారోగ్యం గురించి తప్పైతే చర్యలు తీసుకోవాలని గత విచారణలో అవినాష్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ రోజు కోర్టులో వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. అవినాష్ తల్లికి ఎలాంటి సర్జరీ జరగలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చినందున అవినాష్ న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని సునీత తరపు లాయర్ మెమో వేశారు కీలక సాక్షి వాంగ్మూలాన్ని సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సీబీఐ సమర్పించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఇప్పటికే సీబీఐ సంచలన విషయాన్ని కోర్టు ముందు వెల్లడించింది. తెలంగాణ హైకోర్టులో వాదనల సందర్భంగా.. తమ వద్ద ‘ రహస్య సాక్షి ‘ వాంగ్మూలం ఉందని సీబీఐ తెలిపింది. ఈ రహస్య సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో వివేకా హత్య వెనుక విస్తృత రాజకీయ కుట్ర ఉందని బట్టబయలైందని సీబీఐ పేర్కొంది. హత్య వెనుక రాజకీయ కారణాలు తప్ప మరే ఇతర కోణాలు లేవనే వాదనకు ఈ స్టేట్‌మెంట్‌తో తిరుగులేని బలం చేకూరిందని సీబీఐ వాదించింది. భద్రత దృష్ట్యా ఈ సాక్షి పేరు ఇప్పుడు వెల్లడించలేమని.. త్వరలో సప్లిమెంటరీ చార్జిషీట్‌లో ఈ వాంగ్మూలాన్ని వెల్లడిస్తామని సీబీఐ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. అంతగా కావాలంటే సీల్డ్ కవర్‌లో స్టేట్‌మెంట్ సమర్పిస్తామని, అయితే ఈ విషయం అత్యంత రహస్యం అయినందు అవినాశ్‌రెడ్డి న్యాయవాదులకు ఎట్టి పరిస్థితుల్లో తెలియరాదని పేర్కొన్నారు. గతంలోనూ సాక్షుల పేర్లు వెల్లడించిన తర్వాత వారు మారిపోవడమో.. చనిపోవడమో జరిగిందని పేర్కొన్నారు. హైకోర్టుకు కీలక సాక్షి వాంగ్మూలాన్ని సీల్డ్ కవర్‌లో సమర్పించింది.మరో వైపు హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ ను సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సీబీఐ నిర్ణయించుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో వెనుక దుగు వేయకుండా పోరాడుతున్న వివేకా కుమార్తె సునీతారెడ్డి మాత్రం సుప్రీంకోర్టుకు వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. గంగిరెడ్డి బెయిల్ విషయంలో ఆమెసుప్రీంకోర్టులో పోరాడి బెయిల్ రద్దు చేయించారు. ఇప్పటికే అవినాష్ రెడ్డి పిటిషన్ల విషయం లో హైకోర్టు స్పందించిన తీరుపై రెండు సార్లు సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కారణం ఏదైనా.. సుప్రీం కోర్టుకు సీబీఐనో.. సునీత రెడ్డినో పిటిషన్ వేసి విచారణ పూర్తయ్యే వరకూ.. అవినాష్ రెడ్డికి ఊరటే.. ఆయన బెయిల్ పై ఉండొచ్చు.

## హరీష్ వర్సెస్ విజయశాంతి

**హైదరాబాద్ :**

బీజేపీ చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన చిట్‌చాట్ కామెంట్స్ తీవ్ర దుమారాన్నే రేపుతున్నాయి. పార్టీలో తీవ్ర చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. అంతర్గతంగా రగిలిపోతున్న వాళ్లు కొందరైతే... ఇప్పుడు నేరుగా ట్విట్టర్‌లోనే విమర్శలు మొదలయ్యాయి. ఈటల రాజేందర్ చేసిన కామెంట్స్‌ను మంత్రి హరీష్‌రావు ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలపై విజయశాంతి ఫైర్ అయ్యారు. దుబ్బాక, జీహెచ్ఎంపీసీ, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. చేరికల కమిటీతో వచ్చాయా ప్రజల విజ్ఞతతో వచ్చాయా అని ట్వీట్ చేశారు. బీజేపీని నిరంతరం గెలిపిస్తున్నది ప్రాణమిచ్చే కార్యకర్తల త్యాగాలు, నమ్మే ప్రజల విశ్వాసాలు, రక్తమిచ్చే హైందవ ధర్మశ్రేణుల పోరాటాలు మాత్రమేనన్నారు. చేరికల కమిటీ పేరు చెప్తూ, చిట్ చాట్‌లను ప్రస్తావిస్తూ చేస్తున్న బీజేపీ వ్యతిరేక విమర్శల ప్రచారం ఎన్నటికి నిలవదు హరీష్ అంటూ వాగ్బాణాలు సంధించారు. విజయశాంతి టార్గెట్ హరీష్‌రావులా కనిపిస్తున్నప్పటికి ఆమె మెయిన్‌గా టార్గెట్ చేసింది మాత్రం ఈటలనే అనే టాక్ బలంగా వినిపిస్తోంది. చేరికల కమిటీతో ఓట్లు రాలవని చెప్పకనే చెప్పారామె. అన్ని పార్టీల్లో కేసీఆర్ కోవర్టులు ఉన్నారని గతంలో ఈటల కామెంట్స్ చేశారు. వాళ్లెవరో చెప్పాలని విజయశాంతి నిలదీశారు. అప్పటి నుంచి వీళ్లిద్దరి మధ్య విభేదాలు నడుస్తున్నాయి. అది ఇప్పుడు ముదిరిందనే టాక్ ఉంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు ఇద్దరూ బీజేపీలో చేరడం కష్టమేనని రెండు రోజుల క్రితం ఈటల రాజేందర్ అన్నారు..హైదరాబాద్ లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సంసందర్భంగా ఆయన వారితో చర్చల గురించి వివరించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలంగా ఉంది. బిజెపి లేదు. పొంగులేటి, జూపల్లితో నేను రోజూ మాట్లాడుతున్నాను. వారే నాకు రివర్స్ కౌన్సెలింగ్ ఇస్తున్నారు. బిజెపిలో చేరేందుకు వారికి కొన్ని ఇబ్బందుల ంన్నాయని చెప్పుకొచ్చారు. ఇప్పటివరకు వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరకుండా మాత్రమే ఆపగలిగానని.. కానీ బీజేపీలోకి తీసుకు రాలేకపోయానని ఈటల చెప్పుకొచ్చారు. దీంతో పొంగులేటి, జూపల్లి ఇద్దరూ కూడా కాంగ్రెస్ లో చేరనున్నట్లు పరోక్ష సంకేతాలు ఇచ్చినట్లయింది..వేర్వేరు పార్టీల నుంచి బీజేపీలో చేరిన వాళ్లు కూడా ఉక్కపోతకు గురి అవుతున్నారని టాక్ బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరుతామని టికెట్లు కేటాయించాలని ఇద్దరు మాజీ ఎంపీలు ఆ పార్టీని సంప్రదించినట్లుగా తెలుస్తోంది.

## రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై సెటైర్లు వేశారు

**న్యూఢిల్లీ :**

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఇటీవలే కర్ణాటక ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆ పార్టీ విజయం సాధించింది. ఆ తరవాత రాహుల్ తొలిసారి విదేశీ పర్యటనకు వెళ్లారు. గతంలో ఆయన లండన్‌కు వెళ్లి అక్కడ మోదీ సర్కార్‌పై విమర్శలు చేయడం వివాదాస్పదమైంది. ఈ సారి అమెరికా వెళ్లడం వల్ల మళ్లీ ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారోనన్న ఆసక్తి నెలకొంది. ఊహించినట్టుగానే మరోసారి మోదీ సర్కార్‌పై సెటైర్లు వేశారు రాహుల్. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఏర్పాటు చేసిన ఔఖీఎల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రధాని మోదీ ప్రతిష్ఠ తగ్గిపోతోందని వెల్లడించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,



విద్యారంగంలోని సమస్యలు తీర్చలేకపోతున్నారని మండి పడ్డారు. వాటన్నింటినీ పక్కదోవ పట్టించి పార్లమెంట్‌లో సెంగోల్‌పై అందరూ మాట్లాడుకునేలా చేశారని విమర్శించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో భారతీయులతో మాట్లాడారు. రాజ్యసభ, లోక్‌సభలో సీట్లు పెరిగే అంశంపైనా తన అభిప్రాయాలు వెల్లడించారు. “మీ మనసుల్లో విద్వేషం, కోపం, గర్వం ఉండి ఉంటే బహుశా మీరంతా బీజేపీ మీటింగ్‌లో కూర్చుని ఉండేవారేమో” అని పరోక్షంగా బీజేపై సెటైర్లు వేశారు. ఇదే సమయంలో భారత్ జోడో యాత్ర గురించి కూడా ప్రస్తావించారు. “భారత్ జోడో యాత్రలో దేశమంతా కలిసి నాతో నడిచింది. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. తమ ప్రేమాభిమానాలు చూపించారు. అప్పుడే అనిపించింది. ఇన్ని విద్వేషాల మధ్య ఇంత ప్రేమ దొరకడం గొప్ప విషయం అని. భారత్ జోడో యాత్రను మోదీ సర్కార్ అడ్డుకోవాలని చూసింది. కానీ...వాళ్లు అనుకున్నది సాధ్యం కాలేదు. ఆ యాత్ర ప్రభావం పెరుగుతూ వచ్చిందే తప్ప ఎక్కడా తగ్గలేదు. బీజేపీ ఆర్ఎస్ఎస్ అధీనంలో ఉన్న ప్రజల్ని ప్రేమ వైపు మళ్లించాలనే లక్ష్యంతోనే జోడో యాత్ర మొదలు పెట్టాపెట్టామని రాహుల్ గాంధీ అన్నారు.

# అశేష జనవాహిని సమక్షంలో అద్వితీయ క్రతువులు

**ఉదయం 7.20 గంటలకు శంకుస్థాపన**

**కుటుంబ సమేతంగా పూజలు**

**నిర్వహించిన మంత్రి గంగుల**

**కరీంనగర్**

కరీంనగర్ పట్టణం గోవింద నామస్మరణలతో మార్మోగుతోంది, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీ వేంకటేశ్వరుని ఆలయ నిర్మాణానికి అంగరంగ వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతోంది, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో విశేషమైన పూజా కార్యక్రమాలు ఈ ఉదయం నుండే ప్రారంభమయ్యాయి. ఉదయం ఏడు గంటల 20 నిమిషాలకు శంకుస్థాపన జరగబోయే కార్యక్రమంలో విశేష పూజల్ని టిటిడి వేద పండితులు నిర్వహించారు.



అంతకుముందు ఉదయం టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, టిటిడి లోకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కరరావు, ఎంపీ దీవకొండ దామోదర్ రావు సాదర స్వాగతం పలికి దేవాలయ నిర్మాణ ప్రాంగణానికి ఆహ్వానించారు. ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన గజరాజులు కార్యక్రమాన్ని అలరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 8పుష్ప 2 చిత్ర సిబ్బంది బస్సుకు ప్రమాదం

**నల్గొండ**

"పుష్ప 2" మూవీ ఆర్టిస్టులతో వెళ్తున్న బస్సుకు ప్రమాదం జరిగింది. నార్కట్ పల్లి వద్ద ఆర్టీసి బస్సును వెనకనుంచి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఘటనలో ట్రావెల్స్ లో ప్రయాణం చేస్తున్న పలువురు పుష్ప 2 మూవీ ఆర్టిస్టులకు గాయాలు అయ్యాయి. దీంతో హుటాహుటిన వాళ్లని దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. వారంతా షూటింగ్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో వుండగా ఘటన జరిగింది. ప్రమాదంతో హైద్రాబాద్ - విజయవాడ నేషనల్ హైవేపై కాసేపు ట్రాఫిక్ జాం అయింది. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అందరూ



ఊపిరి పీల్చుకున్నారు.'పుష్ప 2'లో అల్లు అర్జున్ తోపాటు రష్మిక, ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. సుకుమార్ ఈసారి అంతకు మించి అనేలా సినిమాను తీస్తున్నట్లు సమాచారం

# కాపులను విమర్శించలేదు..విమర్శించను

**గుడివాడ**

కాపు సామాజిక వర్గాన్ని విమర్శించినట్లు వస్తున్న ప్రచారంపై మాజీ మంత్రి కొడాలి నాని స్పందించారు. కొడాలి నాని మాట్లాడుతూ రాజకీయాల్లో చచ్చినా సరే కాపు సోమాజిక వర్గాన్ని తాను విమర్శించను. రెండు దశాబ్దాల నా రాజకీయ గెలుపులో కాపు సోదరులు సగభాగం. ఐటీడీపీ కట్ లు, పేస్ట్ లు చేసి వదిలినా వీడియోపై జనసేన సైనికులు స్పందించారు. వంగవీటి రాధా తనకు సొంత తమ్ముడు లాంటివాడు. ఎట్టి పరిస్థితిలో అతను గుడివాడలో పోటీ చేయడు.మహానాడు వేదికపై ఎన్టీఆర్ పక్కన పప్పు,తుప్పు ఫోటోల ఏర్పాటుపై స్పందించాను. వారసుడు బాలయ్య ఫోటో లేకపోయినా... ఆచ్చెం లాంటి స్క్రాప్ నా కొడుకులు ఎందుకు ప్రశ్నించరనే అన్నాను. వాళ్లు చూపిన అబద్ధాన్ని కాపు సోదరులు నమ్మలేదు. రేపు జనం కూడా టిడిపిని కట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. తన జీవితంలో ఇప్పటివరకు రంగాకు వ్యతిరేకంగా జరిగిన ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనలేదు. టిడిపి నీచాది నీచులు చేసిన మాయలో పడవద్దని అయన అన్నారు.

# ఏకలవ్య గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాలు విడుదల

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని మంత్రి సత్యవతి రాథోడ్ తన క్యాంప్ కార్యాలయంలో ఏకలవ్య గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష 2023 -24 ఫలితాలను కార్యాలయంలో అధికారులతో కలిసి విడుదల చేశారు. రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన మహబూబాబాద్ కు చెందిన విద్యార్థి కిరణ్ కుమార్ నుమంత్రి అభినందించారు.

7252మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని,1347 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారని వారికి 23 గురుకులాల్లో సీట్లు కేటాయిస్తామని తెలిపారు. ఏకలవ్య గురుకులాలో అర్హత సాధించిన విద్యార్థులు జూన్ 10 తేదీ లోపు అడ్మిషన్ పొందాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ పాలనలో గురుకులాల సంఖ్య పెరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మహబూబాబాద్ జిల్లా



వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబోతున్నామని, సీఎం కెసిఆర్ పాలనలో 1లక్ష 35 వేల మంది విద్యార్థులు గురుకుల విద్యను పొందుతున్నారని అన్నారు. గత పాలనలో శతాబ్దంలో జరగని అభివృద్ధి సిఎం కేసీఆర్ పాలనలో దశాబ్దంలో జరిగిందని, జూన్ 24 నుండి 4 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వబోతున్నామని తెలిపారు.

# హైదరాబాద్ లో కారు బీభత్సం

**హైదరాబాద్ :**

హైదరాబాద్ లో వరుస ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.. వాహనాలను వేగంగా నడపవద్దని అధికారులు చెప్తున్నా జనాలు లెక్కచెయ్యడం లేదు.. ఇప్పుడు మరో ఘటన వెలుగు చూసింది..తాజాగా ఓ కారు బీభత్సాన్ని సృష్టించింది.. మితిమీరిన వేగంతో ఒక్కసారిగా కారు దూసుకొచ్చింది. పాతబస్తీ రెయిన్ బజార్లో మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగింది.అతివేగంతో వాహనదారుడిపైకి కారు దూసుకెళ్లింది..ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు మైనర్లకు కూడా గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.. క్షత గాత్రులను ఉస్మానియాకు తరలించారు.. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మైనర్ ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చాలా చోట్ల ప్రమాదాలకు కారణ మవుతున్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై పోలీసులు చర్యలు చేపట్టినా వాటిని కొందరు ఏమాత్రం లెక్కచేయడం లేదు. నిబంధనలు పాటించకపోవడం వల్లే మైనర్లు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు.. ఈ ప్రమాదంలో కొందరు గాయపడినట్లు సమాచారం..

# డిగ్రీ, జూనియర్ కళాశాలల్లోని కాంట్రాక్టు అధ్యాపకులనూ క్రమబద్ధీకరించాలి

**కమాన్ పూర్**

తెలంగాణలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో రెగ్యులరైజ్ కాని కాంట్రాక్టు అధ్యాపకులనూ క్రమబద్ధీకరించాలని ఉద్యోగుల, ఆఫీసర్ల, పెన్షనర్ల జాతీయ నేత వి.కృష్ణ మోహన్ ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో కోరారు.రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న జనరల్, ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకులు, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు కొంతమందిని రెగ్యులరైజ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ఇంకా కొద్దిమంది క్రమబద్ధీకరణ కాలేదని పేర్కొన్నారు. వారికి కూడా తగిన సడలింపులివ్వాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న 184 మంది ఒకేషనల్ కాంట్రాక్టు లెక్చరర్లను మాత్రమే క్రమబద్ధీకరించారని వివరించారు. ఇంకా 417 మందిని పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. డిగ్రీ కాలేజీల్లో సుమారు 823 మంది కాంట్రాక్టు అధ్యాపకులు 20 ఏండ్లుగా పనిచేస్తుంటే, కేవలం 270 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేశారని పేర్కొన్నారు. వివిధ కారణాలతో 553 మంది కాంట్రాక్టు అధ్యాపకులు క్రమబద్ధీకరణ కాలేదని తెలిపారు.

**డిగ్రీ కాలేజీల్లో కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు**

రాష్ట్రంలో 494 మంది కాంట్రాక్టు అధ్యాపకులకు నెట్, సెట్, పీహెచ్డీ అదనపు విద్యార్హతలు లేవనే కారణంతో క్రమబద్ధీకరణ జాబితాలో చేర్చలేదని వి.కృష్ణ మోహన్తెలిపారు. వారందరూ 2014 జూన్ రెండో తేదీకి ముందే విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. గతంలో కూడా జూనియర్ లెక్చరర్ల నుంచి డిగ్రీ లెక్చరర్లుగా పదోన్నతి ఇచ్చే సమయంలో అదనపు విద్యార్హతలకు కొంత కాలపరిమితి ఇచ్చారని వివరించారు. మిర్యాలగూడలోని కేఎన్ఎం అన్ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను 2018, ఏప్రిల్ ఆరో తేదీన జీవోనెంబర్ 10 ప్రకారం స్వాధీనం చేసినపుడు 18 మంది బోధన సిబ్బంది, అదనపు విద్యార్హతతో నెట్, సెట్ మినహాయింపుతో తీసుకుని రాష్ట్ర పేస్కేల్లు ఇచ్చారని గుర్తు చేశారు. 2022, జులై 23న జీవోనెంబర్ 27 ద్వారా చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబ్నగర్ అన్ ఎయిడెడ్ కాలేజీని స్వాధీనం చేసినపుడు ఎనిమిది మంది బోధనా సిబ్బందికి నెట్, సెట్ అదనపు విద్యార్హతలో మినహాయింపులిచ్చి రాష్ట్ర పేస్కేల్లు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు మిగిలిపోయిన వారికి కూడా ఐదేండ్ల కాలపరిమితినిచ్చి క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. 2014 జూన్ రెండో తేదీ కంటే ముందే 33 మంది కాంట్రాక్టు అధ్యాపకులుగా కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం నెట్, సెట్, పీహెచ్డీ సంపాదించారని పేర్కొన్నారు. కానీ క్రమబద్ధీకరణ జాబితాలో వారి పేర్లు ఉన్నత విద్యాశాఖకు అందలేదని పేర్కొన్నారు. వారిని కూడా జాబితాలో చేర్చాల్సిన అవసరముందని సూచించారు. 2014 జూన్ రెండో తేదీ తర్వాత 26 మంది కాంట్రాక్టు అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్నారని, నెట్, సెట్, పీహెచ్డీ విద్యార్హతలున్నాయని, వారికి సడలింపులివ్వాలని కోరారు.

జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు :ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులరైజ్ కాకుండా మిగిలిపోయిన సుమారు 417 మంది ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకుల పోస్టులను మంజూరు చేసి, అర్హతల్లో సడలింపులిచ్చి క్రమబద్ధీకరించాలని వి.కృష్ణ మోహన్ కోరారు. జనరల్ కోర్సుల్లో పనిచేస్తున్న 23 మందికి అవార్డ్ ఆఫ్ పాస్ డివిజన్ సమస్య ఉన్నదని పేర్కొన్నారు. అలాగే మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (మహిళ) బోధిస్తున్న 15 మంది కాంట్రాక్టు అధ్యాపకుల విషయంలో 60 శాతం మార్కులు దాటి ఉన్నప్పటికీ 'అవార్డ్ ఆఫ్ పాస్' డివిజన్ లేదనే కారణంతో రెగ్యులరైజ్ చేయలేదని తెలిపారు. వారి విషయంలో మార్కులను పరిగణనలోకి తీసుకుని క్రమబద్ధీకరించాలని కోరారు.

# పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

## రాష్ట్ర దశాబ్ద వేడుకలు నిర్వహణ పై ముందస్తు సమావేశం నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి

**జయశంకర్ భూపాలపల్లి :**

పండుగ వాతావరణంలో ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర గిరిజన మహిళ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం సాయంత్రం ఇల్లందు క్లబ్ హౌస్ నందు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్ల పై రివ్యూ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 9 సంవత్సరాల స్వయం పాలన పూర్తి చేసుకోని 10వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అన్నారు. శతాబ్ది కాలంలో జరగని అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ 9 ఏళ్ళలో సాధించిందని మంత్రి అన్నారు.

నీటిపారుదల రంగంలో, విద్యుత్తు రంగంలో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని, పంజాబ్ కు దీటుగా నేడు తెలంగాణ లో వరి సాగు జరుగుతుందని, భూములకు భారమైన స్థాయిలో వరి పంట పండుతుందని అన్నారు.

గతంలో ప్రభుత్వ వైద్య రంగం పై ఉన్న అపోహలను తొలగిస్తు ప్రజలకు భరోసా కల్పించేలా వైద్య రంగం అభివృద్ధి చేశామని, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు, మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులు, డయాలసిస్ కేంద్రాలు, డయాగ్నొస్టిక్ హబ్, బస్తీ దవఖానాలు,పల్లె దవాఖానాలు ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, కేసిఆర్ కిట్, కంటి వెలుగు లాంటి అద్భుతమైన కార్యక్రమాలు విజయవంతం అమలు చేశామని అన్నారు.

ప్రజలకు త్రాగునీరు,విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాల పాలన ముగిసే నాటికి అన్ని రంగాల్లో సమూల మార్పులు సాధించామని, నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతికి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు వెలులెత్తాయని, కరెంట్ కష్టాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణ నేడు 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి అన్నారు.

విద్యారంగం, గ్రామీణాభివృద్ధి, మున్సిపాలిటీలలో అద్భుతమైన ప్రగతి సాధించామని, గ్రామీణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో తెలంగాణ రాష్ట్రం అధిక సంఖ్యలో అవార్డులు వచ్చాయని, ఇటీవల ప్రకటించిన కేంద్ర అవార్డులలో 30% మన రాష్ట్రానికి రావడం గర్వకారణమని మంత్రి తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ఫలితాలు సాధించిందని, మన ప్రగతిని నలుదిక్కులా ఘనంగా చాటుతూ పకడ్బందీగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర దశాబ్ది వేడుకల గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఘనంగా నిర్వహించాలని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా మన తెలంగాణ రాష్ట్ర సాధించిన విజయాలు ఘనంగా నిర్వహించాలని మంత్రి తెలిపారు.జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు పై ప్రతిపక్షాలు అనవసరముగా రాద్ధాంతం చేస్తున్నారని ఇతర రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే రైతులు పండించిన పంటను మద్దతు ధర పై ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ది చేకూరిన లబ్దిదారుల వివరాలు గ్రామాల వారిగా నివేదిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ సంబురాలు సందర్భంగా గొర్రెల పంపిణీ రెండవ విడత, అవకాశం ఉన్న చోట భూ పట్టాల పంపిణీ , ప్రారంభిస్తామని అన్నారు.పట్టణ ప్రగతి రోజున సఫాయి కార్మికులకు సన్మానం నిర్వహించాలని, మున్సిపాల్టీలలో సఫాయిన్న సలామన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి ఎమ్మేల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు చేసిన మేలు, వారికి కల్గిన లబ్ది వివరాలు గ్రామాల వారిగా ఫ్లెక్సీలు, పోస్టర్లు రైతు వేదికలతో పాటు గ్రామాల్లో ముఖ్య ప్రదేశాలో ప్రదర్శించాలని అన్నారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా గతంలో ఉన్న ఆయకట్టు, ప్రస్తుత పరిస్థితి, అదనపు తూములు, చెరువులు, చెక్ డ్యాంల సంపూర్ణ సమాచారం అందించాలని అన్నారు. సంక్షేమ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు కల్గిన లబ్ది వివరాలతో ప్రతి గ్రామంలో పోస్టర్ ఏర్పాటు చేయాలని, గ్రామాల వారిగా లబ్దిదారుల వివరాలు ప్రజాప్రతినిధులకు అందించాలని కోరారు. పల్లె ప్రగతి లో భాగంగా గ్రామాల్లో మారిన స్వరూపం, పెరిగిన పచ్చదనం, మౌలిక వసతులు తెలియజేస్తు గ్రామాల వారీగా నాడు నేడు పరిస్థితుల ఫోటోలు ప్రదర్శించాలని అన్నారు. ఓడిఎఫ్+ వల్ల తగ్గిన వ్యాధులు వివరాలతో నివేదిక ఉండాలని అన్నారు. అనంతరం 21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది వేడుకలకు రోజుల వారిగా చేపట్టాల్సిన చర్యలు పై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీహర్షిని ఎస్పీ సురేందర్ రెడ్డి ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టిఎస్ దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ డీఎఫ్ లావణ్య మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్రాణి సిద్దు వైస్ చైర్పర్సన్ ఎంపీపీలు బి.రాణీబాయి రామారావు, పీ.సమ్మయ్య, మలహర్రవు ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# వరంగల్ కాంగ్రెస్ లో పోరు

**వరంగల్ :**

కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆ పార్టీ నాయకుల మధ్య ఉన్న విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అంగీలు చింపుకుని, చెప్పులతో కొట్టుకున్నారు. రెండు వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు కొట్లాటకు దిగారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని అబ్బస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ గొడవ జరిగింది.బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రెండు వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు గొడవకు దిగారు. ఓ నేతను వేదికపైకి పిలిచే సమయంలో ప్రత్యర్థి వర్గానికి చెందిన వారు గొడవకు దిగారు. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. వేదికపైకి వెళ్లే సమయంలో ఓ నేతను కులం పేరుతో ప్రత్యర్థి వర్గానికి చెందిన మరొకరు దూషించడంతో గొడవ మొదలైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు నాయకుల మధ్య వ్యక్తిగత విభేదాల కారణంగానే గొడవ జరిగినట్లు ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు.వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవిని కొండా మురళి- సురేఖ దంపతులు తమ వర్గానికి చెందిన వారికే కట్టబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేశారు. అయితే పార్టీ నాయకత్వం మాత్రం ఎర్రబెల్లి స్వర్ణను ఎంపిక చేసి అధ్యక్ష బాధ్యతలు ఆమెకు అప్పగించింది. ఈ విషయంపై తమకు సహకరించాలని కొండా మురళీ- సురేఖ దంపతులను ఎర్రబెల్లి స్వర్ణ దంపతులు కలిసి కోరినట్లు స్వర్ణ వర్గీయులు చెబుతున్న మాట. ఇందుకు కొండా దంపతులు కూడా అంగీకరించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆ వర్గం నాయకులు చెబుతున్నారు. దీంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన ఎర్రబెల్లి స్వర్ణ.. కొండా దంపతుల ఇంటికి వెళ్లి కలవలేదని, ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పిలవలేదని కొండా వర్గీయులు ఆందోళనకు దిగినట్లు మరో వర్గం వారు చెబుతున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని అది కాస్త గొడవకు దారి తీసిందని వెల్లడిస్తున్నారు. ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణ స్వీకారోత్సవంలో కావాలనే కొందరు గొడవకు దిగినట్లు మరోవర్గం వారు ఆరోపిస్తున్నారు. ఇష్టారీతిగా కొట్టారని చెబుతున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం కాస్త రసాభాసగా మారడంతో ఎర్రబెల్లి స్వర్ణ భర్త రాజేశ్వరరావు ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. గొడవకు దిగిన కార్యకర్తల అంతు చూస్తా అంటూ వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. వరంగల్ అధ్యక్షురాలు, పీసీసీ సభ్యులు సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులతో దాడి చేసుకోవడం, చొక్కాలు చింపుకుని, చెప్పులతో కొట్టుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# పవర్ ఫుల్ ఎమోషన్స్ వున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ అహింస- హీరో విక్టరీ వెంకటేష్



వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలని ఆవిష్కరించి ఘన విజయాలని సాధించిన క్రియేటివ్ జీనియస్ డైరెక్టర్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్ ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అహింస 'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతికా తివారీ కథానాయికగా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. జూన్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. హీరో విక్టరీ వెంకటేష్ ఈ ప్రెస్ మీట్ కి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ప్రెస్ మీట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ... యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ తో దర్శకుడు తేజ చాలా గొప్ప విజయాలు అందుకున్నారు. అహింస కూడా అన్ని ఎమోషన్స్ వున్న యూత్ ఫుల్ ఎంటర్ టైనర్. కొత్త నటీనటులు నుంచి పవర్ ఫుల్ ఎమోషన్స్ క్యాప్చర్ చేశారు తేజ. ఎవరూ చూడని అద్భుతమైన లోకేషన్స్ లో తీసిన సినిమా ఇది. ఆర్పీ పట్నాయక్ వండర్ ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. నిర్మాతగా కిరణ్ చిత్రానికి కావాల్సింది సమకూర్చారు. అభిరాం, గీతిక సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు. ప్రతి సినిమాకి కష్టపడుతూ, నేర్చుకుంటూ ముందుకు వెళ్ళాలి. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" తెలిపారు.

దర్శకుడు తేజ మాట్లాడుతూ.. వెంకటేష్ గారు రావడం వలన సినిమాకి వాల్యూ పెరిగింది. నన్ను భరించి సినిమాని పూర్తి చేసినందుకు హీరో, హీరోయిన్, నిర్మాత.. అందరికీ థాంక్ యు. కొన్ని వందల మందికి అవకాశాలు ఇచ్చిన రామానాయుడు గారి కోరిక మీద ఈ సినిమా తీశాను. అభి తో సినిమా చేయడానికి ఆయనే ప్రధాన కారణం. ఈ సినిమా తీయడానికి, బాగా రావడానికి కారణం ఆయనే. రామానాయుడు గారి ఆశీర్వాదంతో ఈ సినిమా బాగా ఆడుతుందని నమ్ముతున్నాను" అన్నారు.

అభిరామ్ మాట్లాడుతూ.. ఇక్కడికి వచ్చి మమల్ని బ్లెస్ చేసిన బాబాయ్ కి థాంక్స్. ఇంత మంచి సినిమా ఇచ్చిన తేజ గారికి థాంక్స్. తేజ గారి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఆర్పీ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. కిరణ్ మామకి కృతజ్ఞతలు. ఈ సినిమా నాకు మంచి హిట్ అవుతుందని నమ్ముతున్నాను. జూన్ 2 సినిమా విడుదలవుతుంది. అందరూ థియేటర్స్ లో చూడాలి' అని కోరారు.

నిర్మాత పి కిరణ్ మాట్లాడుతూ.. తేజ గారి తో 20 ఏళ్ల క్రితమే సినిమా తీశాం. ఆయనతో ఎలా పని చేయాలో తెలుసు కాబట్టి ఆ విధంగా పని చేసుకుంటూ వెళ్లాం. సినిమా మేకింగ్ లో కష్టాలు, ఆనందం ..అన్నీ వుంటాయి. సినిమా హిట్ ఐతే ఇంకా ఆనందం వుంటుంది. అహింస లో యాక్షన్ ఎంటర్ టైన్మెంట్ లవ్ ..అన్నీ వున్నాయి. సినిమా ఖచ్చితంగా హిట్ అవుతుంది" అన్నారు

గీతికా మాట్లాడుతూ.. అహింస టీం అందరికీ బిగ్ థాంక్స్. ఈ సినిమా అవకాశం ఇచ్చిన తేజ గారికి కిరణ్ గారికి కృతజ్ఞతలు. జూన్ 2 న తప్పకుండా సినిమా చూడండి" ని కోరారు

ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ.. చాలా విరామం తర్వాత మళ్ళీ మ్యూజిక్ స్టార్ట్ చేశాను. అహింస టీంతో రావడం ఆనందంగా వుంది. అహింస ఖచ్చితంగా మీ అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది. అభి చాలా కష్టపడ్డాడు. తన కష్టం చూస్తే జాలి కలిగింది. తను పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని నమ్ముతున్నాను. కొత్త కథ, ఒరిజినల్ లోకేషన్స్, కొత్త నటీనటులతో వస్తున్న ఈ సినిమా అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను" అన్నారు.

# ఎమోషనల్ "ది కానిస్టేబుల్"గా వరుణ్ సందేశ



వరుణ్ సందేశ్ హీరోగా ఆర్యన్ సుభాన్ ూఐ దర్శకత్వం లో జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై బలగం జగదీష్ నిర్మిస్తున్న "ది కానిస్టేబుల్" చిత్రం పూజా కార్యక్రమాలు బుధవారం హైదరాబాద్ లో జరిగాయి. బి. నిఖిత జగదీష్ కెమెరా ఆన్ చేయగా, బి జే రిథిక క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, ఈ తరహా చిత్రం తను మునుపెన్నడూ చేయలేదని, ఒక ఎమోషనల్ కానిస్టేబుల్ పాత్రలో ఇందులో నటిస్తున్నానని, దర్శకుడు చెప్పిన కథ, కథనం తననెంతగానో ఆకట్టుకున్నాయనీ, ఈ చిత్రంలో నటిస్తుండటం తనకెంతో ఆనందం కలిగిస్తోందని అన్నారు.దర్శకుడు ఆర్యన్ సుభాన్ ూఐ మాట్లాడుతూ, సస్పెన్స్ క్రైం థ్రిల్లర్ చిత్రమిదని చెప్పగా, జూన్ 5 వ తారీఖు నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు, మిగతా నటీనటుల ఎంపిక జరుగుతున్నట్లు నిర్మాత బలగం జగదీష్ తెలిపారు.దువ్వాసి మోహన్, సూర్య, కల్పలత తదితరులు ప్రధాన పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా; హజరత్ షేక్ (వలి), సంగీతం :సుభాష్ ఆనంద్, మాటలు శ్రీనివాస్ తేజ, పాటలు: రామారావు, శ్రీనివాస్ తేజ. నిర్మాత; బలగం జగదీష్, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం; :ఆర్యన్ సుభాన్

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణగారి జయంతి వేడుకలు




తెలుగు సినిమాకి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిన లెజెండ్, నటశేఖరుడు సూపర్ స్టార్ కృష్ణ. మొదటి స్టీరియో సౌండ్, మొదటి సినిమా స్కోప్, మొదటి 70 ఓఓ, మొదటి జేమ్స్ బాండ్, మొదటి కౌబోయ్.. ఇలా తెలుగు సినిమా ఇండస్ట్రీ స్థాయిని పెంచిన కథానాయకుడి జయంతి నేడు (మే 31). సూపర్ స్టార్ కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని ఆయన అభిమానులు నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ముఖ్య అతిధి గా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూపర్ స్టార్ కృష్ణ పర్సనల్ మేకప్ మ్యాన్ మాధవరావుని, అలాగే కృష్ణ జీవిత చరిత్ర "దేవుడు లాంటి మనిషి" వ్రాసిన సీనియర్ జర్నలిస్ట్ వినాయకరావుని అభిమానులు ఘనంగా సత్కరించారు. అనంతరం కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని ఆయన నటించిన 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని సరికొత్త హంగులతో రీ రిలీజ్ చేస్తున్నట్లుగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తెలిపారు.

ఈ సందర్భంగా తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.. "ఇది కృష్ణగారి 81వ పుట్టినరోజు. ఆయన ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం ఈ పుట్టినరోజును చేసుకునే వాళ్లం. ఇప్పుడు జయంతి జరుపుకుంటున్నాం. ఆయన మన మధ్య లేనప్పటికీ.. సినిమాలతోనూ, వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ మన మధ్యనే ఉంటారు. ఎప్పటికీ ఆయనని మరిచిపోలేము. ఆయనకి రూపశిల్పి అయిన మాధవరావుగారిని, ఆయన జీవితాన్ని పుస్తకంగా తెచ్చిన వినాయకరావుగారిని అభిమానులు ఇలా సత్కరించడం చాలా సంతోషంగా ఉంది. ఆయన జయంతిని పురస్కరించుకుని 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని రీ రిలీజ్ చేస్తున్నాం. ఆ రోజుల్లోనే ప్రపంచమంతా విడుదలైన సినిమాని ఇప్పుడు.. కొత్త టెక్నాలజీతో మరోసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకువస్తున్నాము.. అంతా చూసి ఆనందించండి.." అని అన్నారు.

కృష్ణగారి పర్సనల్ మేకప్ మ్యాన్ మాధవరావు మాట్లాడుతూ.. మే 31న కృష్ణగారి పుట్టినరోజును ఆయన ఎక్కడ ఉన్నా కూడా కనుల పండుగగా చేసుకునే వాళ్లం. ఫ్యాన్స్ అందరికీ ఆ రోజు పండగే. ఆయన బర్త్‌డే కాదు ఇది.. కృష్ణగారి పండుగ. ఆయన ఆత్మ ఎక్కడున్నా కూడా శాంతియుతంగా ఉండాలని, సినిమా పరిశ్రమ ఉన్నంతకాలం ఆయన బతికే ఉంటారని తెలుపుతూ.. కృష్ణగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ వినాయకరావు మాట్లాడుతూ.. "మే 31న కృష్ణగారు ఊటీలో ఉన్నా కూడా ఫ్యాన్స్ వెళ్లి పుట్టినరోజు వేడుకను జరిపేవారు. ఆయన లేకుండా జరుగుతున్న మొట్టమొదటి జయంతి ఇది. అభిమానులు కలకాలం గుర్తుంచుకునేలా ఆయన పుట్టినరోజును సెలబ్రేట్ చేసిన సిరాజ్‌గారికి, ఖాదర్ ఘోరీగారికి ధన్యవాదాలు. అభిమానులు ఎలా అయితే ఆయనని ప్రేమిస్తారో... ఆయన కూడా అభిమానులను అంతే ఇష్టపడతారు. ఆయన ఎక్కడున్నా సరే.. అభిమానులు చేసే ఇలాంటి కార్యక్రమాలను చూస్తూనే ఉంటారని భావిస్తున్నాను. కృష్ణగారి అభిమానులందరికీ ధన్యవాదాలు అని తెలిపారు.

ఇంకా ఈ కార్యక్రమంలో సూపర్‌స్టార్ కృష్ణగారి డైహార్డ్ ఫ్యాన్స్ ఎందరో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణగారి వీరాభిమానులు సిరాజ్, అల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజా సేన అధ్యక్షులు ఖాదర్ ఘోరీ దగ్గరుండి నడిపించారు.



# మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి నుండి హతవిధి సాంగ్; ధనుష్ వాయిస్ అదుర్స్



నవీన్ పొలిశెట్టి మరియు అనుష్క శెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమా కోసం తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు అనడం లో ఎటువంటి సందేహం లేదు. ఇందుకు ముఖ్య కారణం ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ ఇప్పటికే ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడం. అంతేకాదు మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ చిత్రం నుండి కొన్ని రోజుల క్రితం విడుదలైన మొదటి సాంగ్ కూడా ఇంటర్నెట్‌లో మంచి స్పందన తెచ్చుకొని అందరిని అలరింస్తోంది. ఇక ఈరోజు ఈ చిత్రం నుండి మరో పాట ని విడుదల చేశారు ఈ సినిమా మేకర్స్. ఈ సాంగ్ ని హీరో ధనుష్ పాడడం విశేషం.

ధనుష్ గతంలో కూడా ఎన్నో సాంగ్స్ ని పాడి అల్లరించారు. అందుకే సింగర్ గా ఆయన ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పే అవసరం లేదు. ముఖ్యంగా ఈయన పాడిన కొలవరి ది ఎంత పెద్ద సక్సెస్ సాధించిందో మనందరికీ తెలుసు. ఇక ఇప్పుడు తన గాత్రంతో హతవిధి సాంగ్ కి మరికొంత వన్నె తెచ్చిపెట్టారు ఈ హీరో.

ఇక మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలోని ఈ రెండవ పాట హతవిధిని ఈ రోజు చిత్ర నిర్మాతలు ఆవిష్కరించారు. విడుదలైన కాసేపట్లోనే ఈ సాంగ్ చార్ట్‌బస్టర్ గా నిలిచింది. నవీన్ పొలిశెట్టి నిస్పృహతో అరిచే వాయిస్ తో ఈ పాట మొదలవుతుంది. హీరో తన భవిష్యత్తు తెలుసుకోవాలని ఒక చిలక దగ్గరకు వెళితే ఆ చిలక కూడా పారిపోతుంది. అలా తన లైఫ్ లో ఏదీ గొప్పగా చేయాలనుకున్న అది అనుకున్నట్టు జరగకపోవడం అనే కాన్సెప్ట్ తో సాంగ్ కొనసాగుతుంది.

అంతేకాదు తనకు ఎదురవుతున్న సంఘటనల వల్ల హీరో ఎంత నిరుత్సాహానికి లోనవుతాడో అనే విషయాన్ని దర్శకుడు ఈ పాటలో స్పష్టంగా చూపించబోతున్నారు అనే విషయం ఈ సాంగ్ విన్న ఎవరికైనా అర్థమవుతుంది. ఇక లిరిక్స్ విషయానికి వస్తే 'బుల్లిచీమ బతుకుపై... బుల్డోజరైం దాయ్' అనే పంచులతో మిస్టర్ శెట్టి జీవితాన్ని స్పష్టంగా వివరిస్తుంది ఈ పాట. ఇక ఇంత మంచి లిరిక్స్ ని ఈ సాంగ్ కి రామజోగయ్య శాస్త్రి అందించడం మరో విశేషం.ధనుష్ గొంతు మరియు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ తో పాటు సంగీత దర్శకుడు రధన్ మ్యూజిక్ ఈ సాంగ్ ని ప్రేక్షకులకు మరింత దగ్గర చేస్తుంది. మరో విశేషం ఏమిటి అంటే ఈ సాంగ్ విన్న ప్రతి ఒక్కరు ఈ సాంగ్ కి ఏదో ఒక లిరిక్ దగ్గర తమ లైఫ్ గుర్తు చేసుకోక మానరు.ఇక సినిమా విషయానికి వస్తే మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రానికి మహేష్ బాబు.పి దర్శకత్వం వహించగా యువి క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. ఈ పూర్తి స్థాయి కామెడీ సినిమాలో నవీన్ మరియు అనుష్క ప్రధాన పాత్రలు పోషించారు.

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950